www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



నిర్మల్

20

ఆదివారం 13 ఆగస్టు 2017



- బాబ్లీ ప్రాజెక్టుకు ఇక ఎస్సారెస్పీ రివర్స్ వాటర్ కష్టమే....
- కాళేశ్వరం నీటిని కాపాడుకునేందుకు సరికొత్త వ్యూహం
- సీరియస్‌గా పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు
- మహారాష్ట్ర నీటి చౌర్యానికి ఇక శాశ్వత తెర

8

మహా ఎత్తుగడకు చెక్‌తో అడ్డు

గోదావరి జలాలపై పెత్తనం చెలాయిస్తూ తెలంగాణ ప్రాంతాన్ని ముప్పు తిప్పలు పెడుతున్న మహారాష్ట్రకు ఇక మనం చుక్కలు చూపెట్టే అవకాశం దక్కబోతుంది. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీని నింపేందుకు చేపట్టిన పునరుజ్జీవ పథకం నూతన అధ్యయానికి నాంది పలకబోతుంది. ఈ పథకం ద్వారా దాదాపు 60 టీయంసీల నీటిని ఎస్సారెస్పీ రిజర్వాయర్‌లోకి వరద కాలువ ద్వారా మళ్లించేందుకు నిర్ణయించారు. అయితే రిజర్వాయర్ నీరు బాబ్లీ వైపు మళ్లకుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగాన బాసర సమీపంలో ఓ చెడ్‌డ్యాంను నిర్మించనున్నారు. దీంతో ఎస్సారెస్పీ రిజర్వాయర్ నీరు బాబ్లీ వైపు మరలకుండా చెక్‌డ్యాం అడ్డుకట్ట వేయనుంది.

ఆంధ్రజ్యోతి, నిర్మల్

నిఘా నిద్దరోతోంది!



- బాసర ఆలయంలో కనిపించని నిఘా
- కీలక ప్రవేశాల్లో బిగించని కెమెరాలు
- వివాదాస్పద ఘటనల విచారణకు ఆటంకం
- కనిపించకుండా పోయిన మెటల్ డిటెక్టర్‌లు
- భద్రత పేరిట యేటా రూ.5 లక్షలకు పైగా భక్షణ

9

విద్యుత్ స్తంభాన్ని

బైక్‌తో ఢీకొట్టి ఒకరు మృతి

మరొకరికి తీవ్రగాయాలు

నిజామాబాద్ ఆసుపత్రికి తరలింపు

పాత ఎల్లాపూర్‌లో విషాదం

3

శిశువు మృతిపై ముదిరిన వివాదాలు


- సెలవుపై వెళ్ళిన బైంసా ఆసుపత్రి వైద్య బృందం
- వైద్యుల తీరును నిరసిస్తూ కొనసాగిన ఆందోళనలు
- ఆసుపత్రికి వచ్చిన డీఎంఅండ్ హెచ్‌వో

8

ఒక విజేత ఆత్మకథ

- 'రచయిత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం'

- తెలుగు అనువాదం వాడ్రేవు చినవీరభద్రుడు



పుస్తకం ముందు పేజీ

నాకు నచ్చిన పుస్తకం

నిర్మల్ కల్చరల్ : నాకు నచ్చిన పుస్తకం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం రచించిన 'ఒక విజేత ఆత్మకథ' ఇది 'ది వింగ్స్ ఆఫ్ ఫైర్ 'కు తెలుగు అనువాదం. అనువాదకర్త వాడ్రేవు చిన వీరభద్రుడు. కలాం జీవితంలోని బాల్యం, విద్యాభ్యాసం సాగిన తీరు, వృత్తిపర బాధ్యతలు, ఆయన అనుభవాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. తల్లితండ్రులపై గౌరవమర్యాదలు మెండుగా ఉన్న అబ్దుల్ కలాం పుస్తకాన్ని ఆయన తల్లికి అంకితమిచ్చారు. గడిచిన కాలపు ఇసుక తిన్నెల కింద మరెన్నటికీ బయటకు రాకుండా కప్పబడిపోక ముందే అనుభవాలను అక్షరబద్ధం చేయాలని ఈ ఆత్మకథలో కలాం చెప్పుకున్నారు. ఒకమేధావి హృదయం నుంచి నిరంతర సంభాషణలా ఆయన జీవనసంఘటలను వర్ణించారు. పుస్తకంలో లీనమైనప్పుడు మహాత్మాగాంధీ ఆత్మకథ సత్యశోధన గుర్తుకువస్తుంది. ఆ పుస్తకానికి సత్యం, అహింస ఆధారస్తంభాలుగా ఉంటే, కలాం పుస్తకం సైన్స్ అండ్ టెక్నాలజీలో నడిచినా మానవత్వపు వాసతో గుబాళించింది. ప్రముఖ కవి ఖలీల్ జిబ్రాన్ ప్రభావం కలాంపై ఉన్నది. మన సంతానానికి ప్రేమ, అనుబంధం, ఆత్మీయత అందించాలేకానీ మన సొంత అభిప్రాయాలను, ఆలోచనలను వారిపై బలవంతంగా రుద్దకూడదని కలాం చెబుతారు. 'మీ పిల్లలు మీ పిల్లలు కారు. మీ ద్వారా కలిగినవారే తప్ప మీవారు కాదు' అని నొక్కి చెబుతారాయన. ఈకాలపు తల్లిదండ్రులకు ఇదో గుణపాఠం కావాలి. మహత్తరమైన విజయం సాధించేవాడే అసలైన విజేత అనుకుంటాం. కానీ అపజయాలు, వైఫల్యాల్ని అధిగమిస్తూ లక్ష్యసాధన వైపు పరిశ్రమించేవాడే సిసలు విజేత అని కలాం అంటారు.



- తొడిశెట్టి పరమేశ్వర్, నిర్మల్
(పీజీ హెచ్‌ఎం, కవి, రచయిత)



ఫోమ్ స్ప్రే చేసిన కారు

- ● వాహనాలకు సరికొత్త మెరుపులు
- ● అందుబాటులోకి జర్మన్ టెక్నాలజీ
- ● తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం

ఫోమ్‌వాష్‌తో తళతళ..

నెన్నెల : బైకులు, కార్లను శుభ్రం చేయించేందుకు ఇన్నాళ్లు వాటర్ సర్వీసింగ్ చేయించేవారు. వాహనాలను నీటితో కడిగిన తరువాత ఆయిల్‌తో తుడిస్తే కాస్త మెరుస్తూ కనిపించేవి. ఉప్పు నీళ్లతో సర్వీసింగ్ చేస్తే వాహనాలు తుప్పు పట్టేవి. కొన్నాళ్లు స్వీట్ వాటర్ సర్వీసింగ్ సెంటర్లు హల్‌చల్ చేశాయి. తాజాగా పట్టణాల్లో ఎక్స్‌ప్రెస్ వాష్ పేరిట జర్మన్ టెక్నాలజీతో ఫోమ్ క్లీనింగ్ అందుబాటులోకి వచ్చింది. అతి తక్కువ నీరు ఉపయోగించి నురగ(ఫోమ్)తో వాహనాలను శుభ్రం చేయడం ఈ వాషింగ్ ప్రత్యేకత. గతంలో ఒక బైక్ వాష్ చేయడానికి 150 లీటర్లకు పైగా నీరు అవసరమయ్యేది. కానీ కొత్త టెక్నాలజీతో 5 లీటర్ల నీరు మాత్రమే ఉపయోగించి వాష్ చేస్తున్నారు. ఫోమ్‌గన్‌తో నురగను స్ప్రే చేసి, క్లాత్‌తో రుద్ది వాష్ చేస్తారు. తరువాత స్టెఫ్‌లాన్ అనే పరికరంతో శుభ్రం చేస్తే కొత్త వాహనంలా మెరిసిపోతుంటాయి. ప్రస్తుతం ఫోమ్ క్లీనింగ్‌కు బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. సెవన్ కార్‌వాష్ ఇన్ కొరియా కార్పొరేషన్ సంస్థ జర్మనీ నుంచి ఫోమ్ వాష్‌తో పాటు ఏకో ఫ్రెండ్లీ వాష్ పద్ధతులను అందుబాటులోకి తెచ్చింది. బ్రిడ్జ్ స్టోన్ వంటి సంస్థలు వర్త్ కంపెనీ సరఫరా చేసే లిక్విడ్‌తో, ఫోమ్‌తో వాహనాలను వాష్ చేస్తున్నాయి. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు మాత్రమే పరిమితమైన ఫోమ్ వాష్ ఇప్పుడు జిల్లా కేంద్రంతో పాటు బెల్లంపల్లి, చెన్నూరు, లక్సెట్టిపేట, మందమర్రిలాంటి పట్టణాల్లో సైతం అందుబాటులోకి వచ్చింది. బైక్‌కు రూ. 70, కార్‌లకు రూ. 350 వరకు చార్జ్ చేస్తారు. బైక్‌లను 15 నిమిషాల్లో, ఫోర్‌వీలర్లను గంటలో వాష్ చేసి కొత్తదానిలా మెరిపిస్తారు.



బైక్‌కు స్టెఫ్‌లాన్ కోటింగ్

వాహనం కొత్తదానిలా మెరిసిపోతుంది..

- ఎండీ ఇబ్రాహీం, కార్ యజమాని, నెన్నెల



వాహనాలకు ఫోమ్‌వాష్ చేపిస్తే కొత్త దానిలా మెరిసిపోతున్నాయి. సమయం కూడా వృధా కావడం లేదు. గతంలో మాదిరిగా గంటల తరబడి వేచిఉండాల్సిన అవసరం లేదు. నిమిషాల్లో వాష్ చేసి ఇస్తున్నారు. వర్షాకాలంలో వారం పది రోజులకు ఒకసారి కార్ వాషింగ్ తప్పనిసరి. గతంలో హైదరాబాదులాంటి మహా నగరాల్లో మాత్రమే ఇలాంటి పద్ధతి ఉండేది. ఇప్పుడు బెల్లంపల్లిలో కూడా అందుబాటులోకి వచ్చింది.

మంచి ఆదరణ లభిస్తోంది..

- అంగల తిరుపతి, కార్ వాష్ నిర్వాహకుడు, బెల్లంపల్లి



ఫోమ్‌వాష్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గతంలో వాషింగ్ చేసే పద్ధతి కంటే జర్మన్ టెక్నాలజీతో చేసే వాషింగ్ భిన్నమైంది. పాత పద్ధతిలో నీరు చాలా వృధాఅయ్యేది. ఇప్పుడు అతితక్కువ నీటితో వాష్ చేస్తున్నాం. నీటి బాధ తప్పింది. బురద, దుమ్ము, ధూళితో వచ్చే వాహనాలే కాకుండా పాత బండ్లను సైతం ఫోమ్‌వాష్‌తో కొత్త వాటిలా మెరిపించగలుగుతున్నాం. వాహనాన్ని బట్టి చార్జ్ చేస్తాం.

ఆధ్యాత్మికం

గూడెం ఆలయంలో ప్రత్యేక పూజలు..



కొలువు దీరిన శ్రీసత్యదేవుడు

- ● గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుప్రబాతం, ఆరాధన, బాలబోగము.
- ● ఉదయం 7 గంటల నుంచి ధర్శదర్శనము, స్వామి తీర్థప్రసాదం వితరణ అర్చకుల పూజలు
- ● మధ్యాహ్నం 12:15 గంటలకు స్వామివారికి మహానివేదన, హారతి, మంత్రపుష్పం.
- ● గూడెం దేవస్థానాన్ని మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు మూసివేస్తారు.
- ● ఆ సమయంలో ఆలయ కౌంటర్లు, కార్యాలయాలు కూడా మూసి ఉంటాయి.
- ● సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బోగము, హారతి, మంత్రపుష్ప నివేదన.
- ● రాత్రి 7 గంటల సమయంలో గూడెం ప్రధానాలయం మూసివేస్తారు.

శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఇలా..

- ● శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల మొదటి బ్యాచ్ ఉదయం 9 గంటలకు, రెండో బ్యాచ్ ఉదయం 11గంటలకు, మూడో బ్యాచ్ సాయంత్రం 3.30 గంటల నుంచి నిర్వహిస్తారు. వ్రతం ఆచరించే భక్తులు పూలు పండ్లు, కొబ్బరికాయలు, మంగళహారతిప్లేటు, మాణిక్యాలు, చెంబు, గ్లాస్‌ను వెంటతెచ్చుకోవాల్సి ఉంటుంది. మిగిలిన సామూహిక వ్రత పూజా సామగ్రి ఆలయంలోనే అందజేస్తారు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సత్తయ్య, రేషన్ డీలర్ల సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు



దండేపల్లి : నామమాత్రపు కమీషన్లతో జీవనాన్ని కొనసాగిస్తూ నిత్యావసర వస్తువులను ప్రజలకు చేరవేస్తున్న రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. నెలకు రూ.30 వేల వేతనం అందించాలి. రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ప్రభుత్వ ప్రజాపంపిణీ విషయంలో నూతనంగా తీసుకువస్తున్న ఈ- పాస్ విధానంతో పాటు ఎలక్ట్రానిక్ కాంటాలను స్వాగతిస్తున్నాం. రేషన్ దుకాణాలను మినీ సూపర్ మార్కెట్‌లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను అందుబాటులోకి తీసువచ్చేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. చక్కెర, కిరోసిన్ తదితర వస్తువులపై సబ్సిడీ ఎత్తివేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి. రేషన్ సరుకుల ఎగుమతి, దిగుమతులపై డీలర్ల వద్ద నుంచి హమాలీ వసూల్ చేసే కూలిని ప్రభుత్వమే భరించాలి. రేషన్ దుకాణాలను సొంతంగా నిర్మించుకునేందుకు డీలర్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి. ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డులను రేషన్ డీలర్ల కుటుంబాలకు వర్తింపజేయాలి. సొంత ఇల్లు లేని రేషన్ డీలర్లకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి. కేంద్ర ఆహార భద్రత చట్టంలోని అంశాలను అమలు పర్చడం ద్వారా రేషన్ డీలర్ల ఆదాయాన్ని పెంపొందించాలి.

ఖానాపూర్ ఎమ్మెల్యేకు షోకాజ్ నోటీసులు?

● వాస్తవం కాదన్న ఎమ్మెల్యే రేఖా నాయక్ ● అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశానని స్పష్టీకరణ

ఖానాపూర్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్‌కు పార్టీ అధిష్ఠానం నుంచి షోకాజ్ నోటీసులు జారీ అయినట్లు ఖానాపూర్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. సీఎం బహిరంగ సభకు అధిక సంఖ్యలో జనాలను తరలించాలనే ఉద్దేశంతో ఈ నెల 8వ తేదీన ఖానాపూర్‌లో టీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో స్థానిక విశ్రాంతి భవనంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్, ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌లు గొడవకు దిగిన విషయం తెలిసిందే. ఈ విషయం గురించి పార్టీ అధిష్టానం ఆరా తీసినట్లు సమాచారం. అదే రోజు సాయంత్రం ఎమ్మెల్యే రేఖా నాయక్ రమేష్ రాథోడ్ తనను అసభ్య కరంగా పదజాలంలో దూషించాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సొంత పార్టీ నాయకుడైనా రమేష్ రాథోడ్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఆమెపై అధిష్టానం గుర్రుగా ఉందని అందుకే షోకాజ్ నోటీసులు జారీ చేశారని ఖానాపూర్‌లో ఆమె వ్యతిరేక వర్గం ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రేఖానాయక్ శుక్రవారం ఉదయం హుటాహుటిన హైదరాబాద్ వెళ్లారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం శనివారం ఎమ్మెల్యే రేఖా నాయక్‌ను పిలిపించారని ప్రచారం సాగుతోంది.

అభివృద్ధి పనుల కోసం సీఎంని కలిశా....
- ఎమ్మెల్యే రేఖా నాయక్

ఖానాపూర్‌లో జరుగుతున్న పుకార్లపై ఎమ్మెల్యే రేఖా నాయక్‌ను 'ఆంధ్రజ్యోతి' ఫోన్ ద్వారా సంప్రదించగా తనకు ఎటువంటి షోకాజ్ నోటీసులు అందలేదన్నారు. షోకాజ్ నోటీసుల విషయం వాస్తవం లేదన్నారు. తెలంగాణ శాసన సభాపతి సిరికొండ మధుసూధనాచారి కుమారుని వివాహం ఉన్నందున తాను శుక్రవారం ఉదయం హైదరాబాద్ వెళ్లానని ఆమె తెలిపారు. పోచంపాడ్ సభలో టవర్ ఎక్కి నిరసన తెలిపిన గంగాపూర్ సర్పంచ్ చంద్రహాస్ సమస్యలను తెలుసుకునేందుకు సీఎం తనను పిలిచారన్నారు. గంగాపూర్ బ్రిడ్జి కోసం గతంలో రూ. 3కోట్లు మంజూరైతే ప్రస్తుత పరిస్థితుల్లో నిధులు సరిపోవడం లేదని రూ. 10కోట్లు ప్రతిపాదనలు సిద్దం చేసి పనులు నిలిపివేసిన విషయాన్ని ముఖ్యమంత్రికి తెలియజేశానన్నారు. అర్థం లేని ప్రచారం చేస్తే పార్టీ అధిష్టానమే వారిపై చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

విద్యుతు స్తంభానికి ఢీకొని ఒకరి మృతి

● ఒకరికి గాయాలు ● పాత ఎల్లాపూర్‌లో విషాదం



మృతి చెందిన శ్రీకాంత్

ఖానాపూర్ రూరల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ సమీపంలో విద్యుత్ స్తంభానికి ఢీకొని డిగ్రీంక విద్యార్థి దుర్మరణం చెందగా, మరోకరికి తీవ్రంగా గాయపడ్డారు. శనివారం సాయంత్రం పాత ఎల్లాపూర్‌కు చెందిన బత్తుల శ్రీకాంత్ (20) కత్తెర ప్రశాంత్ (23) ద్విచక్ర వాహనంపై తర్లపాడ్ మీదుగా ఖానాపూర్‌కు వస్తుండగా, తర్లపాడ్ సమీపంలో గల మూలమలుపు వద్ద అదుపు తప్పి విద్యుతు స్తంభానికి ఢీకొన్నారు. దీంతో బత్తుల శ్రీకాంత్ అక్కడిక్కడే మృతి చెందగా, కత్తెర ప్రశాంత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రశాంత్‌ను 108 వాహనంలో ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి, పరిస్థితి ప్రమాదకరంగ ఉండటంతో నిజామాబాద్ తరలించారు. అతి వేగంగా వాహనం నడపటంతో ప్రమాదం జరిగిందని, కేసునమోదు చెసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వినయ్ తిలిపారు.

పాత ఎల్లాపూర్‌లో విషాదం..

సంఘటన స్థలాన్ని జిల్లా గజిటెడ్ అ ధికారుల సంఘం అధ్యక్షుడు శ్యాంనాయక్, నాయకులు రాజ్ గంగన్నలు సందర్శించారు. సంఘటనతో పాత ఎల్లాపూర్‌లో విషాదం నెలకొంది.

ప్లాస్టిక్ జెండాలు వినియోగిస్తే చర్యలు

● ఆదిలాబాద్ ఎస్పీ ఎం.శ్రీనివాస్

ఆదిలాబాద్‌టౌన్: స్వాతంత్ర్య దినోత్సవంలో ప్లాస్టిక్ జెండాలను వినియోగించరాదని అలా చేస్తే చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ఎం.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ జెండాను తోరణాలుగా అలంకరణ వస్తువుగా వాడొద్దన్నారు. ప్లాస్టిక్ జెండాకు బదులుగా కాగితంలో తయారు చేసిన రంగుల జెండాలనే వాడాలని సూచించారు. ప్లాస్టిక్‌తో కూడిన జెండాలను వినియోగించిన లేదా వ్యాపారస్థులు అమ్మినా అండర్ సెక్షన్ - ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా -2002, ప్రివేంషన్ ఆఫ్ ఇన్‌సల్ట్ టూ నేషనల్ ఆనర్ యాక్ట్, 1971 ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. జిల్లాలో ఎవరైనా, ఎంతటి వారైన ఉద్దేశ పూర్వకంగా ప్లాస్టిక్ జెండాలను వినియోగించినట్లయితే కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించామని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం ముగిసిన అనంతరం జాతీయ జెండాలను జాగ్రత్తగా మర్యాద పూర్వకంగా తొలగించి గౌరవ ప్రదమైన ప్రదేశంలో భద్రపరచాలని సూచించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం



పూర్తిగా దగ్ధమైన గుడిసె

కడెం : నిర్మల్ జిల్లా కడెం మండలంలోని చిట్యాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొండుగూడ గ్రామానికి చెందిన చిక్రం సావిత్రికి చెందిన గుడిసె షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. శుక్రవారం రాత్రి సావిత్రి తన బిడ్డతో నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో గమనించిన సావిత్రి బయటకు పరుగులు తీసి కేకలు వేసింది. చుట్టూ పక్కల వారు వచ్చి మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న బట్టలు, వస్తు సామగ్రి కాలిపోయాయి. వీటితో పాటు 25వేల రూపాయలు కాలిపోయాయి. సంఘటన స్థలానికి రెవెన్యూ అధికారులు పంచానామా నిర్వహించి దాదాపు రూ. 1లక్ష నష్టం జరిగినట్లు అంచనా వేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు వేడుకొంది.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

లక్ష్మణచాంద : విద్యుదాఘాతంతో మల్లెబోయిన హన్మండ్లు (66) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామంలో శనివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. హన్మండ్లు గ్రామ సమీపంలోని గీతాశ్రమం గదులపై కప్పుకు ఇనుప రేకులను బిగించుటకు వెళ్లాడు. బిగించే క్రమంలో ఒక రేకుజారి విద్యుత్ సరఫరా అవుతున్న సర్వీస్ వైర్ పైన పడింది. దీంతో విద్యుత్ సరఫరా అయి విద్యుదాఘాతానికి గురైనాడు. విషయం గమనించిన స్థానికులు నిర్మల్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందాడు. అతని కుమారుడు రాందాస్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేందర్‌రెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లోకేశ్వరంలో ఇసుక టిప్పర్ పట్టివేత

లోకేశ్వరం: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను లోకేశ్వరం ఎస్ఐ రమేష్ శనివారం పట్టుకున్నారు. హవర్గ సమీపం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. పట్టుకున్న ఇసుక టిప్పర్‌ను పోలీసులు సీజ్ చేశారు. అనుమతులుంటేనే ఇసుకను రవాణా చేయాలన్నారు.

దైవదర్శనానికి వెళ్లి తప్పిపోయిన వ్యక్తి

ఇచ్చోడ: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని హిరాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ గోవింద్(42) వారం రోజుల క్రితం అత్తవారి బంధువులతో తిరుపతి దైవదర్శనానికి వెళ్లి తప్పి పోయినట్లు గ్రామస్థులు తెలిపారు. శనివారం 'ఆంధ్రజ్యోతి'తో కుటుంబ సభ్యులు మాట్లాడారు. దైవ దర్శనం అనంతరం తొందరగా ఇంటికి వెళ్లాలని సహచరులతో చెప్పి బయలుదేరాడు. అనంతరం తిరుపతి అటవీ ప్రాంతంలోనే తప్పి పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు పుణ్య క్షేత్ర పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. గోవింద్‌కు భార్య సుశీల, ఇద్దరుకు మార్తెలు ఉన్నారు.

రైతు కుటుంబాన్ని కలిసిన రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ సభ్యులు



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సంగెపుబొర్రన్న

బోథ్: 2014లో మండలంలో కరత్వాడ గ్రామానికి చెందిన రైతు దేవల నారాయణ ఆత్మహత్యకు పాల్పడడంతో ఆయన కుటుంబ సభ్యులను శనివారం రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న కుటుంబ ఆర్థిక జీవన స్థితిగతులను పరిశీలించారు. అనంతరం కుటుంబ పరిస్థితులను అడిగి తె లుసుకున్నారు. ఆయన వెంట బోథ్ పట్టణ నాయకులు సత్యనారాయణ, నర్సయ్య, కలీల్ అమ్మద్‌లు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మేక మృతి

సారంగాపూర్ : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో శనివారం విద్యుదాఘాతంతో మేక మృతి చెందినట్లు గొర్ల కాపరి శ్రీనివాస్ తెలిపారు. మేక పశుగ్రాసాన్ని మేస్తుండగా ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరా కావడంతో మేక అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మేక విలువ సుమారు రూ. 9వేలు ఉంటుందని తెలిపాడు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే మేక మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు.

విద్యార్థుల సమస్యలపై పోరాటాలు

తాంసి: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దశల వారీగా పోరాటాలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ సంఘానికి సంబంధించిన జెండాను ఎగుర వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై తక్షణమే స్పందిస్తున్నామన్నారు. తాంసిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రహరీలు లేక.. మందుబాబులకు అడ్డా

సోన్ మండలంలోని సిద్దిలకుంట, వెల్మల్ బొప్పారం, పాక్‌పట్ల గ్రామాలల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేక విద్యార్థుల ఇబ్బందులు



పాక్‌పట్ల పాఠశాల ఆవరణలో ప్రహరీ లేకపోవడంతో పశువులు చొరబడిన దృశ్యం

సోన్: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతీ ఒక్కరు తమ పిల్లలను సర్కారు బడులకు పంపాలని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పొంతన కుదరడం లేదు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాక్‌పట్ల, సిద్దిలకుంట, వెల్మ ల్, బొప్పారం గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలకు ప్రహరీలు లేకపోవడంతో రాత్రి వేళల్లో మందు బాబులు ఈ పాఠశాలలను అడ్డాగా మార్చుకుంటున్నారు. పాఠశాల ఆవరణలో పడేసి ఉన్న ఖాళీ మద్యం సీసాలు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయడానికి నిదర్శనమని చెప్పవచ్చు. సిద్దిలకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధాన రహదారిని ఆనుకొని ఉండడంతో ఏ క్షణాన ఏ వాహనాలు విద్యార్థులకు ప్రమాదం కలిగిస్తాయోనని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల తెరుచుకునే సమయంలో, ముగిసే సమయంలో విద్యార్థులను రోడ్డు దాటించేందుకు ఉపాధ్యాయులు రోడ్డుపై నిలబడాల్సిన పరిస్థితి ఉంది. గతంలో పలు మార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ప్రహరీలు లేకపోవడంతో పాఠశాల ఆవరణలోకి పందులు, కుక్కలు, పశువులు వస్తున్నట్లు పలువురు విద్యార్థులు తెలిపారు. దీంతో విద్యార్థులు ఆడుకోవడానికి ఇబ్బందిగా ఉందని పలువురు చెబుతున్నారు. అధికారులు స్పందించి పాఠశాలలకు ప్రహరీలు నిర్మించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


పాఠశాల ఆవరణలో పడేసి ఉన్న మద్యం సీసాలు



రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలి
- మహేశ్ రెడ్డి, సిద్దిలకుంట

మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల రోడ్డును ఆనుకొని ఉంది. విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. కనీసం పాఠశాలకు ప్రహరీని ఏర్పాటు చేయలేదు. పాఠశాల ఆవరణలో పశువులు సంచరిస్తున్నాయి. రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి.



రాత్రి వేళల్లో మందు బాబులకు అడ్డాగా మారింది
- బిజీ రెడ్డి, వెల్మల్ బొప్పారం

మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో రాత్రి వేళల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. మద్యం తాగడమే కాకుండా ఖాళీ సీసాలను పాఠశాల ఆవరణలోనే పడేస్తున్నారు. అధికారులు స్పందించి రాత్రి వేళల్లో తనిఖీ నిర్వహించాలి. ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలి. అలాగే పాఠశాలకు ప్రహరీని నిర్మించాలి.

రూబెల్లా వ్యాధితో పిల్లల్లో ఎదుగుదల నశిస్తుంది

● సిహెచ్ఈ రాజేశ్వర్ పాండే


రూబెల్లా గురించి వివరించే గోడప్రతులను విడుదల చేస్తున్న దృశ్యం

నర్సాపూర్ (జి): రూబెల్లా, మీజిల్స్ టీకాలను 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు వారందరికీ వేయించాలని సిహెచ్ఈ రాజేశ్వర్ పాండే అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్ గ్రామాల్లో రూబెల్లా, మీజిల్స్ టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఈ టీకాలను వేయించాలన్నారు. ఈ వ్యాధి వలన పిల్లల్లో ఎదుగుదల నశిస్తుందని, బుద్ధి మద్దగిస్తుందన్నారు. ఈ టీకాలను ఆగస్టు 17వ తేదీ నుంచి వేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీరన్న, సూపర్ వైజర్ వేణురావు, హెల్త్ అసిస్టెంట్ సత్యవ్వ, నాయకులు కలిమొద్దిన్, గంగారాం, జీవన్ రావు, సూర నారాయణ తదితరులున్నారు.

దిలావర్‌పూర్: మండలంలోని కంజర్‌లో తట్టు, రూబెల్లా టీకాపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలందరికీ ఈ టీకాలను తప్పనిసరిగా వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంగ్ గాజుల రంజిత్ కుమార్ తదితరులున్నారు.

'జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న కట్ల రాజన్న

నిర్మల్‌టౌన్: లక్షలాది మంద బీడీ కార్మికుల ఉపాధిని కొల్పోతోరని, జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలని కోరుతూ ఈ నెల 14న జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల రాజన్న అన్నారు. శనివారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్ల రాజన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ వలన వస్తువుల ధరలు పెరగడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీడీ కట్టల రేటు రూ. 20 నుంచి 25 వరకు పెరిగిందని, దీంతో అమ్మకాలు పడిపోయాయన్నారు. దీని కారణంగా బీడీ యాజమాన్యులు ఉత్పత్తులు తగ్గిస్తారని, ఉత్పత్తులు తగ్గిస్తే బీడీ కార్మికులు పని లేకుండా పోతుందన్నారు. ఇప్పటికే కార్మికులకు నెలకు 12 రోజులు మాత్రమే పని ఉందన్నారు. జీఎస్టీని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 14న మున్సిపల్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కన్న, అధ్యక్ష, కార్యదర్శి ఆదిలాబాద్ జిల్లా బీడీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రాజేశ్వర్, సీఐటీయూ పోశెట్టి, గఫూర్, గంగన్న పాల్గొన్నారు.

'సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి'


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్. విలాస్

నిర్మల్‌టౌన్: మున్సిపల్ కార్మికులందరికీ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఆండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన ఉద్యమంలో మున్సిపల్ కార్మికులంతా ముందుండి పోరాటాలు చేశారన్నారు. రాష్ట్రం సాధించిన తరువాత తెలంగాణలో కాంట్రాక్ట్ విదానాన్ని రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి ఇప్ప టీ వరకూ ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్మికులకు జీతాలు పెంచి జిల్లా మున్సిపాలిటీలకు పెంచకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గత కొంతకాలం నుంచి కార్మికుల జీతాల పెరుగుదల కోసం ధర్నాలు నిరసనలు చేపడుతున్నప్పటికీ ఈ ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు లేద న్నారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఎలక్ట్రిసిటీ కార్మికులను పర్మినెంట్ చేస్తూ నిర్ణయం తీసుకున్న ప్రభు త్వం కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 29,30 తేదీల్లో చేపట్టనున్న టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బాపురావు, నాయకులు పోశే ట్టి, నారాయణ, ముక్రం, బి. సాయన్న, యం. రాజేశ్వర్, వినోద్, సుధాకర్, సంతోష్ తదితరులున్నారు.

రేపు కదిలికి పాదయాత్ర


కదిలి పాదయాత్ర పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

నిర్మల్‌కల్చరల్: రేపటి నుంచి నిర్మల్ నుంచి కదిలి పాపహరేశ్వరాలయానికి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సాయి దీక్షా సేవా సమితీ అధ్యక్షుడు లక్కడి జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఉదయం 8గంటలకు ఉమా మహేశ్వర ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. శ్రావణమాసం సందర్భంగా ఈ యాత్ర చేపట్టామన్నారు.

నేడు డీటీఎఫ్ ఎన్నికలు

నిర్మల్‌కల్చరల్: నిర్మల్ జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఎన్నికలు ఆదివారం ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, పి. దత్తాద్రిలు తెలిపారు. ఈద్‌గాం పాఠశాలలో నిర్వహించే ఎన్నికలకు సంఘ సభ్యులు, భాద్యులు హాజరు కావాలన్నారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జీసీడీవో


విద్యార్థులతో మాట్లాడుతున్న జీసీడీవో

బజార్‌హత్నూర్: మండలంలోని మాడగూడ గ్రామంలోని గిరిజన ఆ శ్రమ బాలికల పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠ శాలను శనివారం జీసీడీవో మెస్రంచాయ సందర్శించారు. ఇందులో భాగం గా పాఠశాల పరిసరాలను, వంటగదులను, మరుగుదొడ్లు, డార్మెంటరీలను విద్యార్థుల ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశు భ్రతను అలవరుచుకున్నప్పుడే ఎటువంటి అంటు వ్యాధులు ధరిచేరకుండా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు చదువులో భాగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తెలుగు, ఇంగ్లీష్, గణితంకో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.



సినిమా గైడ్ నిర్మల్

తిరుమల: నేనే రాజు నేనే మంత్రి

వేంకటేశ్: జయ జానకి నాయకా

నారాయణ: ఫిదా

నేడు కడెంలో మాల సంఘం సమావేశం

కడెం: మండల కేంద్రంలోని హరిత రిసార్టులో నుడ ఉదయం 11గంటలకు మాల సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఆ సంఘం మండల ఇంచార్జీ ముల్కల్ల రమేష్, దస్తురాబాద్ మండలాధ్యక్షుడు బండ రాజు కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మానవ హక్కుల కోసం, సంఘ బలోపేతానికి కృషి చేసేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కడెం మండల నూతన కమిటీని ఎన్నుకుంటామన్నారు.

‘సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి’

నిర్మల్ కల్చరల్: నిర్మల్ జిల్లా కేంద్రంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు వారి వారి సంఘ భవనాలల్లో సమావేశాలను నిర్వహించాయి. విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించాయి.

ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి: టీఎస్‌యూటీఎఫ్

ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్ చేసింది. శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వమించాయి. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. అంజయ్య, ఎం పరమేశ్వర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎస్‌టీఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై ఉద్యమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అలసత్వంతో ఉమ్మడి సర్వీసు రూల్స్ రూపొందక ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లకు నోచుకోలేకపోయారన్నారు. సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ ఒకటిన విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లా కేంద్రంలోఈ నెల 20న ధర్నా చేపట్టనునట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రంలో కదీర్, భీమయ్య, ముస్తఖ్ బేగ్ మనోహర్ రెడ్డి, నాగయ్య, పరిశీలకులు బక్కన్న పాల్గొన్నారు.

డీఎస్సీ పై ప్రతిష్ఠంబన తొలగించాలి: ఎస్టీయూ

డీఎస్సీ నిర్వహణలో చోటు చేసుకున్న ప్రతిష్ఠంబనను తొలగించాలని ఎస్‌టీయూ సంఘం డిమాండ్ చేసింది సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ ప్రసంగిస్తూ విద్యాహక్కుచట్టం ప్రకారం అన్ని యూపీఎస్‌లలో భాషాపండితులను నియమించాలన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ ఒకటిన తలపెట్టిన ఖిలాఫత్‌కు ఆయన మద్దతు ప్రకటించారు. గడువులోగా నూతన పీఆర్‌సీ ఏర్పాటు చేయడంతో పాటు సమసస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు సిరాజుద్దీన్, జే. లక్ష్మణ్, యం. శ్రీనివాస్, విశ్వేశ్వర్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడే: బీజేపీ మండలాధ్యక్షుడు


రోడ్లను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

మామడ: ప్రజలకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడు కొడిసెర్ల లింగన్న అన్నారు. శనివారం మంత్రి దత్తత గ్రామమైన పొన్కల్‌లో పర్యటించారు. పొన్కల్ ప్రధాన రహదారి దుస్థితిని పరిశీలించారు. చినుకు పడితే నడవలేని విధంగా రోడ్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎలాంటీ అభివృద్ధి జరగడం లేదన్న విషయాన్ని మంత్రి దత్తత గ్రామాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరిపల్లి లింగారెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులున్నారు.

జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు

నిర్మల్‌స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కుంటాల, భైంసా, నిర్మల్ ప్రాంతానికి చెందిన వారే కాకుండా ధర్మాబాద్ నుంచి సైతం ఈ సెలక్షన్స్‌లో పాల్గొన్నారన్నారు. 7 నుంచి 18 సంవత్సరాల్లోపు యువతి, యువకులకు ఈ పోటీలను నిర్వహించారు. దాదాపు 90 మంది విద్యార్థులు హాజరైనట్లు, అందులో నుంచి 17 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుల స్వామి తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు పతకాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊరే శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి సాయికృష్ణ, శిక్షకులు మృణాలిణి, హరి చరణ్, తదితరులున్నారు.


కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఊడుతున్న తరగతి గది పైకప్పు పెచ్చులు

● శిథిలావస్థలో దస్తురాబాద్ జిల్లా పరిషత్ పాఠశాల ● భయాందోళనలో విద్యార్థులు ● చెట్లకింద కూర్చొని పాఠాలు వింటున్న వైనం


వరండాలో కూర్చున్న విద్యార్థులు

దస్తురాబాద్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. నీటి తేమ వల్ల గదులపై కప్పు పెచ్చులు ఊడిపోతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులల్లో ఎప్పుడూ కూలిపోతుందోనన్న భయాందోళన నెలకొంది. జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ మీడియం మొత్తం కలిపి 300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి పాఠశాలలో సరిపడా గదులు లేవు. వరండాలో, చెట్ల కింద కూర్చోబెట్టి ఉపాధ్యాయులు విద్యభోదన చేస్తున్నారు. గత్యంతరం లేక పెచ్చులూడుతున్న తరగతి గదులలోనే చదువు నేర్చుకోవాల్సి వస్తుంది. వర్షకాలం కావునా వర్షం నీరు తరగతి గదులలోని గోడల నుంచి నీరు కారుతూ పగుళ్ల ఏర్పడి స్లాబ్ నుంచి సిమెంట్ పెచ్చులూడిపోతున్నాయని విద్యార్థులు చెపుతున్నారు. వర్షకాలం ముగిసే వరకు తరగతి గదులలో విద్యార్థులు భయం, భయంగా చదువు కొనసాగించే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక పంపాం

- గోపాల్, ప్రధానోపాధ్యాయుడు



పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన పాఠశాల భవనానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాము. అధికారులు త్వరగా స్పందించి పాఠశాల భవనానికి మరమ్మతులు చేస్తే బాగుంటుంది.

పై కప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయి

- ఆరె నరేంధర్, 8వ తరగతి, ఇంగ్లీష్ మీడియం



తరగతి గది పైకప్పు నుంచి అప్పుడప్పుడూ పెచ్చులు ఊడి పడుతున్నాయి. వర్షం పడుతున్నప్పుడు గోడల నుంచి నీళ్ల కారుతున్నాయి. తరగతి గదులలో నీళ్ల నిలుస్తున్నాయి. పాఠాలు వినేటప్పుడు ఇబ్బందిగా ఉంది. నూతన భవనం నిర్మించాలి.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


గోపిక, కృష్ణుని వేషధారణలో చిన్నారులు


నర్సాపూర్‌లో చిన్నారుల వేషధారణలు

నిర్మల్‌రూరల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వేసిన శ్రీ కృష్ణుని, బలరాముని, గోపీకల స్త్రీల వేషాధారణలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ పుంద్రు సుధాకర్ రెడ్డి కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచు ఉట్టి కోట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిరిపల్లి రవి, ప్రైమరీ ఇంచార్జీ వనిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నర్సాపూర్ (జి): మండల కేంద్రంలోని అరవింద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషాదారణలు స్థానికులను ఆకట్టుకున్నాయి. శ్రీ మహా విష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్దరించడానికి హిందూ ఇతిహాసాలతో ఎనిమిదవ అవతారంగా శ్రీ కృష్ణుడిగా మారాడని ప్రిన్సిపాల్ గోపీచంద్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు కవిత, అంజలి, ప్రతిభ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: పట్టణంలోని వికిడ్స్ క్యాంపస్ స్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కృష్ణుడు, గోపీక వేషాధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. చిన్నారి గోపీకలు చిన్నీ కృష్ణున్ని ఉయ్యాలలో ఉపుతూ పాటలను ఆలపించారు. అనంతరం గోపీకలు వెన్నను చిలుకుతూ, కృష్ణుడు ఉట్టిని పగులగొట్టిన ఆటలు ఆకట్టుకున్నాయి. పాఠశాల నిర్వహకులు కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు.


గోపికల వేషధారణలో చిన్నారులు

‘రైతులను విస్మరిస్తే మరో ఉద్యమం తప్పదు’

దిలావర్‌పూర్: రైతులను విస్మరిస్తే మరో ఉద్యమం తప్పబోదని బీజేపీ కృష్ణా - గోదావరి జలాల రాష్ట్ర కో-కన్వీనర్ రావుల రాంనాథ్ అన్నారు. మండలంలోని కొత్తలోలంలో బీజేపీ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. రైతులను మభ్యపెడుతూ పబ్బంగడుపు కోవాలనుకుంటే చూస్తూ ఊరుకునేదిలేదన్నారు. చరిత్రలో రైతులను విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేవన్నారు. కాళేశ్వరం హైలెవల్ కెనాల్ కింద భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వడంతో పాటు మరోచోట భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పని ముట్లను, ట్రాక్టర్లను రైతులకు రాయితీ ద్వారా అందించాలన్నారు. పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, అంజుకుమార్ రెడ్డి, బీజేపీ అసెంబ్లి కన్వీనర్ సామ రాజేశ్వర్ రెడ్డి, మండల నాయకులు ప్రసాద్‌రావు, రాజేశ్వర్, బీజేపీ మండల కన్వీనర్ చెల్ల సాయి. భూమేష్, సాయారెడ్డి, రాజు, ఉదయశ్రీ, నరేష్‌రెడ్డి, విష్ణువర్ధన్, సాయికుమార్, తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు


డాక్టర్.మానస, కడెం పీహెచ్‌సీ

ఆంధ్రజ్యోతి: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలో ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పిస్తున్నారు.?

అధికారిణి: సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యక్తిగత పరిశుభ్రత, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలి. జలుబు, జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకోవాలి. వర్షం కాలంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండొచ్చు.

ఆంధ్రజ్యోతి: మీజిల్స్, రూబెల్లా టీకాల పై ఏ విధంగా అవగాహన కల్పిస్తున్నారు?

అధికారిణి: మీజిల్స్, రూబెల్లా టీకాలపై పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు టీకాల కార్యక్రమం కొనసాగుతుంది. 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు టీకాలు వేయవచ్చు. జ్వరం, జలుబు ఉన్నప్పటికీ కూడా టీకాలను వేయవచ్చు.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగేలా ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారు?

అధికారిణి: ప్రసవాల సంఖ్య పెరిగేలా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రతీ రోజు ఆసుపత్రిలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. పోషకాహారం, జాగ్రత్తపై సూచనలు ఇస్తున్నాం.

- కడెం

భైంసాలో కురిసిన వర్షం..రైతుల్లో హర్షం

భైంసా: భైంసాలో శుక్రవారం రాత్రి వేళలో కురిసిన వర్షం అన్ని వర్గాల ప్రజానీకానికి ఎంతో ఊరటనిచ్చింది. తడులు లేక ఎండి పోతున్న వివిధ పంటల పైర్లకు ప్రాణం పోసినట్లయింది. పక్షం రోజులుగా వరుణుడి కరుణ కోసం గాను ఎదురు చూస్తున్న అన్నదాతలు రాత్రి కురిసిన వర్షంతో ఉబ్బితబ్బిబ్బయి పోయారు. భైంసాలో 35 మి. మీటర్ల వర్ష పాతం నమోదైంది. ఈ నెలలో మొదటి సారిగా వర్షపాతం నమోదైందని రెవెన్యూ అధికార యంత్రాంగం తెలిపింది.

ఎన్ఆర్ఐలు
విరాళాలు అందించడం హర్షనీయం: ఎంఈవో


కుంటాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

కుంటాల: ఎన్ఆర్ఐలు ఆమెరిక నుంచి ఇక్కడి గ్రామీణ ప్రాంతాల్లో గల ప్రభుత్వ పాఠశాలలకు విరాళాలు అందించడం హర్షనీయమని ఎంఈవో మోహన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెంచికల్‌పాడ్ పాఠశాలను ఆదర్శంగా తీసుకుని మండలంలోని కల్లూర్, అందకూర్, లింబా(కె)తో పాటు నర్సాపుర్ మండలం తురాటి గ్రామంలో ఇం గ్లీష్ మీడియం బోధన కొనసాగుతుందన్నారు. ఈ పాఠశాలలకు సైతం ఎన్ఆర్ఐలు సహకారమందిస్తే బావుంటుందన్నారు. ఈ సందర్భంగా పాఠ శాలకు ప్రొజెక్టర్‌తో పాటు 5 ట్యాబ్‌లను, 5 ల్యాప్‌టాప్, విరాళంగా అందజే సారు. డిజిటల్ తరగతులు ప్రారంభించారు. ఆనంతరం పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు. పాఠశాలకు విరాళం అందించిన ఎన్ఆర్ఐలను గ్రా మస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సాం స్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కమల, ఎంపీటీసీ వేదిక, హెచ్‌ఎంసీ అధ్యక్షురాలు శారద, గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ అధ్యక్షుడు కడారి నరేష్, ఎన్ఆర్ఐ టీం అధ్యక్షుడు పవన్, హెచ్‌ఎం ఎల్లన్న, చంద్రకాంత్ అశోక్, దిగంబర్ కిష్టయ్య సాయినాథ్‌లున్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం: మండలంలోని పొట్‌పెల్లి(బి) గ్రామానికి శనివారం ఎన్ఆర్ఐ బృందం సందర్శించింది. సామాజిక సర్వీసులో భాగంగా గ్రామాన్ని ఎన్ఆర్ఐ అధ్యక్షుడు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో బృందం సభ్యులు గ్రామంలో పర్యటించి పలు విషయాలను తెలుసుకున్నారు. గ్రామంలోని హర్ష ముత్యం నిర్వహిస్తున్న డైరీ ఫాంను సందర్శించారు. అలాగే ఉపాధ్యాయుడు ఎల్లన్న ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకుని ఎల్లన్న తల్లి అడెల్లతో మాట్లాడారు. గ్రామంలోని అభివృద్ధి విషయాలపై ఆరా తీశారు. గ్రామంలోని పిల్లలకు ఎంప్లాయ్‌మెంట్ సౌకర్యం కల్పిస్తామని ఎన్ఆర్ఐ బృందం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ బృందాన్ని గ్రామస్తులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బృందం సభ్యులు శ్రావణ్, సునీత, శాంతి గుప్త, శ్రీవిద్య, హరికృష్ణ, మనోహర్, మాలిక్, మల్లిఖార్జున్, ఉదయ్, గ్రామసర్పంచ్ అంకం భూమన్నలు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమవంతు సహకారమందిస్తామని ఎన్ఆర్ఐల బృందం భరోసా ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలల పర్యటనలో భాగంగా మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక ఆంగ్ల మాధ్యమ పాఠశాలను శనివారం సందర్శించారు. పాఠశాల స్థితిగతులు, మౌళిక వసతుల గురించి గ్రామస్తులను పాత్ర అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సభ్యులు శ్రావణ్ తెడ్ల, గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ అధ్యక్షుడు కడారి నరేష్, గ్రామస్తులు, పాఠశాల నిర్వాహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్‌కు ఎంపికైన విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ముథోల్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆదివారం జరిగే రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ముథోల్‌కు చెందిన అక్షర మోడల్ పాఠశాల విద్యార్థులు బి. జ్ఞానేశ్వర్ ఆరవ తరగతి, ఎస్‌కే ఉజర్ ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్, డైరక్టర్‌లు సుభాష్, రమేష్‌లు తెలిపారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ సుభాష్, డైరెక్టర్‌తో పాటు మాస్టర్లు లింగం, సాయికృష్ణ ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రహరీలు లేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఇక్కట్లు

- కాగితాలకే పరిమితమవుతున్న ప్రతిపాదనలు..
- మందుబాబులు, పోకిరీలకు అడ్డాగా మారుతున్న పాఠశాలలు



ప్రహరీ లేని లోకేశ్వరం ప్రాథమిక పాఠశాల

లోకేశ్వరం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భద్రత, రక్షణకు ఇబ్బంది కల్గకుండా ఉండేందుకు పాఠశాలల చుట్టూ ప్రహరీలు నిర్మించాలి.. కానీ ఇటు పాలకులు.. అటు అధికారులు పాఠశాలలకు ప్రహరీ నిర్మించే విషయాన్ని పూర్తిగా విస్మరించారు. దీంతో ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. ప్రహరీల నిర్మాణాల కోసం పంపిన ప్రతిపాదనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. మండంలోని మొత్తం 43 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో 8 జిల్లా పరిషత్, 6 ప్రాథమికోన్నత, 29 ప్రాథమిక పాఠశాలలున్నాయి. కేవలం సాత్‌గాం, బిలోలి, మన్మద్(ఉన్నత), పోట్‌పల్లి (బి), రాజురా(ఉన్నత,ప్రాథమిక), నగర్, దాగాపుర్, పంచాగుడి, పిప్రి, లోకేశ్వరం(ఉన్నత), పాఠశాలలకు మాత్రమే ప్రహరీలున్నాయి. మిగత మరో 29 పాఠశాలలకు ప్రహరీలు లేవు. లక్షలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించినా ప్రహరీలు మాత్రం నిర్మించలేదు. ప్రహరీల నిర్మాణం కోసం ప్రతిపాదలను పంపినా నిధులు మంజూరు కాక నిర్మాణాలు జరగడం లేదు. పాఠశాలలకు ప్రహరీలు లేక పోవడంతో పోకిరీలకు, మందు బాబులకు అడ్డాగా మారి పోయాయి. ప్రతి రోజు సాయంత్రం వేళల్లో పాఠశాలల ఆవరణకు చేరి ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నారు. కొంత మంది మద్యం సేవించి ఆ సీసాలను పాఠశాలలోనే వదిలి వెళ్లడంతో ఉదయం పూట అవి విద్యార్థులకు దర్శనమివ్వడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి, దసరా సెలువుల్లో పాఠశాలల పరిస్థితి దారుణం తయారవుతుంది. పాఠశాలల ఆవరణ మొత్తం చెత్తా చెదారంతో నిండిపోతున్నది. పాఠశాలలో నాటిన మొక్కలకు సైతం రక్షణ లేకుండా పోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాలలకు ప్రహరీలు నిర్మించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

వివరాలను సేకరించాం



ప్రహరీలు లేని పాఠశాలల వివరాలు సేకరించాం. వీటికి ప్రతిపాదనలు కూడా తయారు చేసి అవసరమైన నిధుల కోసం అంచనా వేయిస్తాం. త్వరలో ప్రహరీలు ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

-రవీందర్‌రెడ్డి, ఎంఈవో లోకేశ్వరం.

హామీలను నెరవేర్చడంలో విఫలం



లోకేశ్వరం ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తామన్న హామీలను ఇచ్చినా అవి అమలు కావడం లేదు. ప్రహరీ గోడ లేక పోవడంతో పాఠశాలకు అనుకుని ఉన్న రోడ్డుపై వాహనాలు వెళ్తుంటాయి. ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికీ అవి అమలుకు నోచుకోలేదు.

-వెంకటరమణప్రధానోపాధ్యాయుడు, లోకేశ్వరం.

బాసర ఆలయంలో భక్తుల సందడి


బాసరలో అక్షర శ్రీకారం చేయిస్తున్న భక్తులు


కుంటాల ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న జడ్జీ

బాసర: బాసర సరస్వతీ అమ్మవారి నిలయం శనివారం భక్తులతో సందడిగా మారింది. రెండవ శనివారం సెలవు దినం కావడంతో దీనికి తోడు శుభ ముహుర్తాలు ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి తరలి వచ్చారు. గోదావరిలో స్నానాలాచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. శుభ ముహూర్తాలు ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు తమ పిల్లలకు అక్షర శ్రీకార పూజలు జరిపించుకున్నారు. పూజలు, అమ్మవారి దర్శనం కోసం భక్తులు దాదాపు గంట సేపు వేచి చూడాల్సి వచ్చింది. వరుసగా సెలవు దినాలు రావడంతో భక్తుల రద్దీ కొనసాగనుంది.

కల్లూర్ సాయిబాబా ఆలయంలో భైంసా జడ్జి పూజలు

కుంటాల: మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కల్లూర్ సాయిబాబా ఆలయంలో శనివారం భైంసా జడ్జీ సీహెచ్. పంచాక్షరి ప్రత్యేక పూజలు చేసారు. జడ్జీ కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చిన జడ్జీకి వేద పండితులు అజయ్ దుబే, రా ములు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అర్చన, హారతిని అందజేశారు. ఆనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యం సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ విశిష్టతలను, రోజు వారి కొనసాగే పూజలు సంవత్సరంలో చేపట్ట బో యే శుభ దినాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కుంటా ఎస్ఐ యూనుస్ ఆహ్మద్ ఆలీ, ఆలయ సిబ్బంది, తదితరులున్నారు.

శివనామ స్మరణతో మార్మోగిన మల్లేశ్వర ఆలయం

కుభీర్: మండల కేంద్రానికి మూడు కిలో మీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో గల మల్లేశ్వర ఆలయం శనివారం శివనామ స్మరణతో మార్మోగింది. శ్రావణామాసాన్ని పురస్కరించుకొని శని, సోమవారాల్లో మండలంలోని భక్తులు ఈ అటవీ ప్రాంతంలో గల ఆలయానికి చేరుకుని పెద్ద ఎత్తున పూజలు చేస్తారు. శనివారం మండల కేంద్రానికి చెందిన భక్తులు భక్తి సంకీర్తలు చేస్తూ కాలి నడకన ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి పెద్ద ఎత్తున్న అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల లింగం, జరి మహేష్, దత్తాత్రి, టీఆర్ఎస్ నాయకులు పుప్పాల పీరాజీ, సంతోష్, పోతన్న, గంగాధర్‌లు పాల్గొన్నారు.


కుభీర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


కుభీర్ ఆలయ ప్రాంగణంలో భజనలు చేస్తున్న భక్తులు

ఇంటర్వ్యూ
రైతులు సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు


ఋషికేష్, ఏఈవో, బ్రహ్మాన్‌గాం క్లస్టర్.

ఆంధ్రజ్యోతి: బ్రహ్మాన్‌గాం క్లస్టర్ పరిధిలో ఎన్ని శివార్లు, ఎంత మంది రైతులు, విస్తీర్ణం ఎంత ఉంది..?

ఏఈవో: బ్రహ్మాన్‌గాం క్లస్టర్ పరిధిలో బ్రహ్మాన్‌గాం, ఆష్టా, పొట్‌పెల్లి, ఓని, కౌఠ, సావార్‌గాం, సాలపూర్ శివార్లున్నాయి. మొత్తం 2200 మంది రైతులకు గాను 6232 విస్తీర్ణం ఉంది. ఇందులో 3000 ఎకరాలు పత్తి 2500 ఎకరాల సోయా, 732 ఎకరాల ఇతర పంటలున్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం పత్తి పంటల చీడపీడల నివారణ ఏంటి..?

ఏఈవో: పత్తి పంటకు రసం పీల్చే పురుగులు తెల్లదోమ, పచ్చదోమ, ఉధృక్తిగా ఉండి తెల్ల దోమ, పచ్చదోమ, నివారణకు యెల్లో స్టిక్కిట్రాప్ ఎరలను ఏర్పాటు చేసినట్లైతే వాటి బెడదను తగ్గించవచ్చు రసం పీల్యే పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 2 మీ.లీ లేదా ఏసిపెట్ 1.5 లేదా ఏసిటామి ప్రిడ్ 0.2గ్రా, లేదా డైపెక్త్యురాన్ 1.25 మొదలగు వాటిని లీటర్ నీటి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

ఆంధ్రజ్యోతి: రైతులకు మీరిచ్చే సలహాలు, సూచనలు.?

ఏఈవో: పంటల దిగుబడికి కొద్ది పాటి సలహా సూచనలు పాటిస్తే అధిక లాభాలు పొందవచ్చు ఎలాంటి సందేహం వచ్చినా మాకు గాని ఏవో కార్యాలయంలో సంప్రదిస్తే తగిన సూచనలిస్తాం. అంతే కాకుండా వచ్చిన సబ్సిడీ పథకాల గురించి రైతులకు వెంటనే తెలియజేస్తాం.

-ముథోల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రమాదపుటంచున..

- రెడ్‌డేటా బుక్‌లో దేశంలోని.. ఐదు జంతు జాతుల ప్రస్తావన
- ఉమ్మడి జిల్లాలో పులి, రాబందు, మొసళ్ల ఉనికి
- సంరక్షణకు ప్రభుత్వం చర్యలు

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోకపోవడంతో సృష్టిలోని పలు జీవ జాతులు అంతరించి పోయే ప్రమాదం ఏర్పడింది. అభివృద్ధి పేరిట మానవుడు ప్రకృతి ధర్మాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ ఇతర జీవులకు చోటు లేకుండా చేస్తున్నాడు. అడవులను, కొండలను విచ్చలవిడిగా ఆక్రమించడంతో కొన్ని జీవులు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంటర్‌నేషనల్ కన్వెన్షనల్ ప్రొటెక్షన్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సెస్ వారు మన దేశంలో అంతరించడానికి చేరువలో ఉన్న జీవజాతుల జాబితాను తయారు చేశారు. దాన్ని రెడ్ డేటా బుక్ అంటారు. అందులో ఏనుగు, సింహం, పెద్దపులి, రాబందులు, మొసళ్లను చేర్చారు. రెడ్ డేటా బుక్‌లో ఉన్న ఐదింటిలో పెద్దపులి, రాబందులు, మొసళ్ల ఉనికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉంది. వాటి పరిరక్షణకు ఈ ప్రాంతం వేదిక కావడం గర్వకారణం. కాగజ్‌నగర్, మంచిర్యాల అటవి డివిజన్‌లలో పులులు, బెజ్జూరు మండలంలో రాబందులు, జైపూర్ మండలంలో మొసళ్ల సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఫలితంగా అంతరించిపోతున్నాయనుకుంటున్న పులి, రాబందులు, మొసళ్ల సంతతి రోజు రోజుకు పెరుగుతుండటం శుభపరిణామమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ముంచుకొస్తున్న ముప్పును గుర్తించిన పర్యావరణ వేత్తలు గగ్గోలు పెట్టడంతో ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. జీవజాతుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రపంచం లోనే అత్యంత వేగంగా అంతరించి పోతున్న జీవ జాతుల్లో కొన్నింటి ఉనికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉంది.



● పులులకు ఆవాసం

పులి సంతతి అభివృద్ధికి మన జిల్లాలో కృషి జరుగుతోంది. పెద్దపులుల సంతతిని రక్షించుకోవడం కోసం మంచిర్యాల జిల్లాలో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇదేక్రమంలో కవ్వాల్‌లో 89,990 చదరపు హెక్టార్ల విస్తీర్ణంలో 2012 ఏప్రిల్ 12న టైగర్ రిజర్వు ఏర్పాటు చేశారు. భారతదేశంలో ఈ టైగర్ రిజర్వు 41వది కాగా, తెలంగాణలో ఏకైక పులుల సంరక్షణ కేంద్రం కావడం విశేషం. అభయారణ్యాన్ని కోర్, బఫర్ ఏరియాలుగా విభజించి జాతీయ జంతువు సంరణకు చర్యలు చేపడుతున్నారు.కవ్వాల్ అడవుల్లోకి పెద్దపులి వస్తే ఆవాసయోగ్యంగా ఉండేందుకు నీటి సౌకర్యం కోసం సాసర్ పిట్లు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం నుంచి రాత్రి పూట వాహనాల రాకపోకలను నిషేధించారు. అడవి రాజు ఆహారం కోసం శాఖాహార జంతువులను పెంచే పనిలో ఉన్నారు. ఒక్కో పులికి ఏడాదికి 70 నుంచి 80 శాఖాహార జంతువులు ఆహారంగా అవసరం అవుతాయని గుర్తించారు. 2015 సంవత్సరం నుంచి మహారాష్ట్ర నుంచి పులల రాక ప్రారంభం అయిందని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం కాగజ్‌నగర్, నీల్లాయి అడవుల్లో పెద్దపులులు తిరగాడుతున్నాయి. కాగజ్‌నగర్, మంచి ర్యాల అటవీ డివిజన్‌లో ఈ పులులు సంచరిస్తున్నాయి. కాగజ్‌నగర్ అటవి ప్రాంతలో సంచరి స్తున్న రెండు పులులకు అధికారులు పేర్లు కూడా పెట్టారు. అత్యాధునిక సీసీ కెమెరాలు పెట్టి పులుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. కాగజ్‌నగర్ అడవుల నుంచి పెంబీ మీదుగా మైసమ్మలొద్ది దారి గుండా కవ్వాల్‌కు పులులు చేరేలా కారిడార్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు.

● రాబందు(వు)లు

భారీ ఆకారంతో, రెండున్నర మీటర్ల వెడెల్పు రెక్కలతో ఆకాశంలో చక్కర్లు కొట్టే ఈ పక్షి అంతరించే జీవజాతుల్లో చేరిపోయింది. ప్రకృతి సమతుల్యత దెబ్బతినడంతో రాబందుల జీవనం ప్రమాద పుటంచులకు చేరింది. అస్థిత్వాన్ని కోల్పోయే స్థాయికి వాటి సంఖ్య పడిపోయింది. పూర్తిగా చరిత్రలో కలిసిపోయే ప్రమాదంలో ఉన్న రాబందుల ఉనికి కుమరంభీం జిల్లా బెజ్జూరులో ఉంది. దేశవ్యాప్తంగా వాటి అంతర్థానంపై పరిశోధనలు జరిగాయి. రెండు శాతానికి పడి పోయిన రాబందుల సంఖ్య పెంచే పనిలో ప్రభుత్వం ఉంది. అలాంటి రాబందులు మన దగ్గర ఉండటం విశేషం. బెజ్జూరు మండలం మొర్రిగూడ అటవిప్రాంతలోని నందిగామ రాక్ గుట్టలపైన వాటి ఆవాసం ఉన్నట్లు గుర్తించారు. 20పైనే రాబందులు ఉంటాయనే అంచనాకు అధికారులు వచ్చారు. వాటి సంరక్షణకు చర్యలు చేపడుతున్నారు. పశువుల కోసం వాడే కొన్ని మందులు వాటిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రధానంగా డైక్లోఫినాక్ అనే నొప్పినివారిణి వాడిన జంతు కళేబరాలు తిన్న రాబందులు మృతి చెందుతున్నట్లు గుర్తించారు. రాక్ గుట్టపై ఉన్న రాబందుల సంరక్షణకు నిధులు కేటాయించారు. సంరక్షకులను నియమించారు. వాటి ప్రత్యుత్పత్తికి అనుకూల వాతావరణం ఏర్పాటు చేసే పనిలో అధికారులు ఉన్నారు. గుట్టల నుంచి 50 కిలోమీటర్ల విస్తీర్ణంలో పశువులకు డైక్లోఫినాక్ మందు వాడకుండా ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

● మొసళ్లకు అభయం

జైపూర్ మండలంలోని శివ్వారం అభయారణ్యంలోని ఎల్.మడుగులో మొసళ్ల సంరక్షణకు చర్యలు చేపడుతున్నారు. గోదావరి నదిలో శివ్వారం సమీపంలో సహజ సిద్ధంగా ఏర్పడ్డ అతి పెద్ద మడుగు ఉంది. దీన్నే ఎల్.మడుగుగా పిలుచు కుంటారు. 1978లో ఈ మడుగు ప్రాధాన్యాన్ని పుష్ప కుమార్ అనే వైల్డ్‌లైఫ్ నిపుణుడు ప్రపంచానికి తెలియజేశాడు. మడుగులో ఉన్న సమగ్ర జీవ జాలంపై పరిశోధనలు జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాడు. ఈ ప్రాంతం మొసళ్లకు ఆవాస యోగ్యంగా ఉంటుందని నివేదికలో పేర్కొన్నాడు. ఈ మేరకు ప్రభుత్వం మొసళ్ల పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. పరిసర అడవిని అభయారణ్యంగా ప్రకటించింది. గుట్టలు, పచ్చని అడవుల మధ్య 3 కిలో మీటర్ల వెడెల్పు, 15 కిలోమీటర్ల పొడవుతో ఈ మడుగు విస్తరించి ఉంటుంది. ఇక్కడ 20 మీటర్ల లోతులో నీళ్ల ఉంటాయి.

మొసళ్లతో పాటు అనేక జల, ఉభయచర జీవులు ఇక్కడ అవాసం పొందుతున్నాయి. ఈ మడుగులో అధికారుల లెక్కల ప్రకారం 50 వరకు మొసళ్ల ఉన్నాయి. రోజు రోజుకు మొసళ్ల సంఖ్య పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో ఎక్కడ మొసళ్ల దొరికినా తీసుకొచ్చి ఈ మడుగులోనే వదులుతారు. జీవవైవిధ్య వెబ్‌సైట్లో ఎల్.మడుగు విశిష్టత పొందుపరిచి ఉంది. ప్రతి ఏటా ఈ మడుగు అభివృద్ధికి, మొసళ్ల సంరక్షణకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. ఈ ప్రాంతాన్ని సున్నిత ప్రాంతంగా గుర్తించాలని అటవీశాఖ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఇలా ప్రభుత్వ పరంగా అంతరించి పోతున్న జీవజాతుల పరిరక్షణకు కృషి జరుగుతోంది. వారసత్వంగా మనకు వచ్చినటువంటి జీవవైవిధ్యం, పర్యవరణాన్ని మన భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది.

అట్టహాసంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

మంచిర్యాల రూరల్: హాజీపూర్ మండలంలోని పడ్తనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల రాంపూర్ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో శనివారం శ్రీ సరస్వతి విద్యాపీఠం రాష్ట్ర స్థాయి ఖేల్ ఖూద్ పోటీలు అట్టాహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నల్మాసు కాంతయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. మంచిర్యాల జిల్లా రవాణా శాఖ సీనియర్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గుర్రం వివేకానందరెడ్డి క్రీడా పతాకావిష్కరణ చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడాకారులతో మైదానంలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యా పీఠం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని స్నేహభావాన్ని చాటాలన్నారు. క్రమశిక్షణతో ఉండటం వల్ల ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. క్రీడల వల్ల శారీరక పటుత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. శ్రీ సరస్వతి విద్యాపీఠం, సంఘటన కార్యదర్శి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఖేల్ ఖూద్ శిక్షణ నిరంతరం సాగాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, నిజాయితితో ఆడుతూ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. మహిళా క్రికెటర్ మిథాలి రాజ్, టెన్నిస్ క్రీడాకారిణి సింధులాగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ముఖ్య అతిథి ఎంవీఐ గుర్ర వివేకానందరెడ్డి మాట్లాడుతూ శిశుమందిరాలు క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తాయన్నారు. శిశు మందిర్ పూర్వ విద్యార్థిగా ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌ల మహమ్మారిని వదలి విద్యార్థులు క్రీడలపై దృష్టి నిలపాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం కరీంనగర్ విభాగ్ కార్యదర్శి దేవేందర్‌రావు, ఆవాస విద్యాలయం కార్యధర్శి సాగి ప్రభాకర్‌రావు, ప్రాంత శైక్షనిక్ ప్రముఖ్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, ఆవాస విద్యాలయం ప్రధాన చార్యులు రావుల రామన్న, ఆయా పాఠశాల ప్రధానాచార్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొదటి రోజు పలు క్రీడాంశాల్లో పోటీలు జరగగా క్రీడా కారులు పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ఆదివారంతో ఈపోటీలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో పడ్తనపల్లి సర్పంచ్ అంకం కృష్ణమూర్తి, ఎంపీటీసీ శైలజ, నాయకులు బొడ్డు శంకర్, భూమన్న, సత్తయ్య, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంవీఐ వివేకానందరెడ్డి

'మహా' ఎత్తుగడకు 'చెక్'తో అడ్డు

● బాబ్లీ ప్రాజెక్టుకు ఎస్సారెస్పీ రివర్స్ వాటర్ కష్టమే ● సీరియస్‌గా పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

ఇప్పటి వరకు గోదావరి జలాలలపై పెత్తనం చెలాయిస్తూ తెలంగాణ ప్రాంతాన్ని ముప్పు తిప్పలు పెడుతున్న మహారాష్ట్రకు ఇక మనం చుక్కలు చూపెట్టే అవకాశం దక్కబోతుంది. ఇన్నాళ్లు గోదావరి జలాల కోసం ఆందోళనలు చేసిన జిల్లా వాసులకు ఏడాదిలోగా శాశ్వత పరిష్కారం లభించబోతుంది. గోదావరి పరివాహకానికి ఎగువన ఉన్నందున మహారాష్ట్ర ఆ నది నీటిని గరిష్టంగా వినియోగించుకుంటూ అంతరాష్ట్ర నది జలాల ఒప్పందాలను ఉల్లంఘిస్తూ వస్తోంది. దీనికి తోడుగా ఎగువన అనేక బ్యారేజీలు, మినీ ప్రాజెక్టులు కట్టి నీటిని గరిష్టస్థాయిలో వినియోగించుకుంటుంది. దీంతో ఎగువ నుంచి గోదావరి ప్రవాహం పూర్తిగా తగ్గిపోతుంది. వరదల సమయంలో మహారాష్ట్ర ప్రాజెక్టులన్ని నిండిన తరువాతనే ఆ ప్రాజెక్టుల గేట్లను ఎత్తి వరద నీటిని వదులుతూ వస్తున్నారు. ఈ వివాదాలు కోర్టుల వరకు వెళ్లాయి. గత రెండు సంవ్సతరాల నుంచి బాబ్లీ ప్రాజెక్టు నీటి విడుదల సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్నప్పటికీ అది నిర్ధిష్ట కాలానికి పరిమితమైంది. దీంతో నిరంతరం ప్రవహించాల్సిన గోదావరినది తన పరుగుకు కళ్లెం వేసుకొని స్తబ్దంగా మారిపోతుంది.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కాలేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీని నింపేందుకు చేపట్టిన పునరుజ్జీవన పథకం నూతన అధ్యాయానికి నాంది పలకబోతుంది. ఈ పథకం ద్వారా దాదాపు 60 టీయంసీల నీటిని ఎస్పారెస్పీ రిజర్వాయర్‌లోకి వరద కాలువ ద్వారా మళ్లించేందుకు నిర్ణయించారు. అయితే రిజర్వాయర్ నీరు బాబ్లీ వైపు మళ్లించకుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగాన బాసర సమీపంలో ఓ చెడ్‌డ్యాంను నిర్మించనున్నారు. దీంతో ఎస్సారెస్పీ రిజర్వాయర్ నీరు బాబ్లీ వైపు మరలకుండా చెక్‌డ్యాం అడ్డుకట్ట వేయనుంది.

● పథకం ప్రకారమే బాబ్లీ నిర్మాణం..

మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నీటిని సంపూర్ణంగా వినియోగించుకునేందుకు పథకం ప్రకారం బాబ్లీ ప్రాజెక్టుకు తెరపైకి తెచ్చింది. అన్ని ఒప్పందాలను ఉల్లంగించి బాబ్లీ ప్రాజెక్టును నిర్మించారు. అయితే ఈ నిర్మాణం ఓ భారీ కుట్ర కూడా దాచి ఉంచారు. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణ సాధారణ ప్రాజెక్టుల నిర్మాణానికిభిన్నంగా చేపట్టారు. పూర్తి సాంకేతిక నైపుణ్యంతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తి రిజర్వాయర్ నీటిని గోదావరిలోకి వదలడంతో పాటు కింది భాగంలోని నీటిని సైతం తన వైపు మళ్లించుకునేందుకు వీలుగా దీనిని నిర్మించారు. అయితే ఈ కొత్త ఎత్తుగడను మొదటే తెలంగాణ అధికారులు గుర్తించినప్పటికీ మహారాష్ట్ర పెత్తనం ముందు మన వాదన నెగ్గలేకపోతుందంటున్నారు.

● పునరుజ్జీవంతో మహా ఎత్తుగడలకు చెక్..!

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవనం పథకం ద్వారా ఏడాది తరువాత ఈ ప్రాజెక్టు రిజర్వాయర్‌లోకి దాదాపు 60 టీఎంసీల నీరు రివర్స్ పంపింగ్‌తో రిజర్వాయర్‌లోకి మళ్లించి భద్ర పర్చనున్నారు. ఎగువ గోదావరి నుంచి వరద ప్రవాహం లేకున్నా కాలేశ్వరం నీరు ఎస్సారెస్పీ ఆయకట్టును ఆదుకోనుంది. అయితే ఆ నీరు బాబ్లీ వైపు మరలకుండా కూడా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టబోతున్నారు. దీని కోసం గాను బాసర గోదావరి సమీపంలోని దిగువ భాగాన ఓ భారీ చెక్‌డ్యాంలను నిర్మించాలని యోచిస్తున్నారు. పునరుజ్జీవం పథకం కిందనే ఈ బ్యారేజీని నిర్మిస్తే నిధుల కొరత గాని, సాంకేతిక పరమైన అనుమతుల వ్యవహారం ఏర్పడదని సంబంధిత అధికారులు బావిస్తున్నారు. ఒకేసారి ఈ పనులన్నింటినీ పూర్తి చేయాలని తలపెట్టారు.



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఇదే

జోరుగా 'దో' నెంబర్ దందా

● అక్రమ రవాణాకు అడ్డాగా రైల్వే స్టేషన్లు ● ప్రయాణికుల ముసుగులో స్మగ్లర్ల ఎత్తుగడలు

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

సుదూర ప్రాంతాలకు సుఖ వంతమైన ప్రయాణం చేసే అవకాశం ఉన్న రైల్వే సౌకర్యాన్ని కొందరు స్మగ్లర్లు తమ అక్రమ దందాకు రవాణ ప్రయాణంగా మార్చుకుంటున్నారు. నిషేదిత గంజాయి, దేశీదారు, గుట్కాలతో పాటు చౌక ధర బియ్యం తదితర వాటిని యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దొరికితే దొంగ లేక పోతే దొర అన్న చందంగా ఈ అక్రమ దందా సాగుతుంది. ముఖ్యంగా జిల్లాకు వచ్చి పోయే ప్యాసింజర్ రైళ్లలో అక్రమ దందా జోరుగా సాగుతుంది. జిల్లా కేంద్రంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌తో పాటు తలమడుగు మండల కేంద్రంతో పాటు ఉండం, కోసాయి పలు స్టేషన్‌లను అడ్డాగా చేసుకొని అక్రమ రవాణా సాగిస్తున్నారు. కొంత కాలంగా జిల్లాలో ఎక్సైజ్, పోలీసు అధికారులకు ఈ స్టేషన్ల పరిధిలో ఉన్న తలమడుగు, తాంసి, జైనథ్, బేల మండలాల్లోనే నిషేదిత గుట్కా, గంజాయి, దేశీదారు మద్యం నిల్వాలు తరుచు పట్టుబడడం గమనార్హం. కేవలం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రధాన స్టేషన్‌లోనే పోలీసులు అడప దడపా తనిఖీలు చేస్తున్న మిగితా స్టేషన్లపై దృష్టి సారించడం లేదు. అలాగే మహారాష్ట్రలోని సరిహద్దు స్టేషన్‌లైనా కిన్వట్, అంబాడి, సాసర్‌కుండ్‌లపై పూర్తిగా నిఘా కొరవడుతుంది. అక్కడి నుంచి ఖాళీ నడకన ద్విచక్ర వాహనాల్లో గుట్టు చప్పుడు కాకుండా అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతుంది. రైళ్లలోనే భేరసారాలు జరుపుతు లక్షల రూపాయలు చేతులు మారి పోతున్నాయి.

● జిల్లా నుంచే సుదూర ప్రాంతాలకు సరఫరా

ఇటీవల జిల్లా కేంద్రంలో పట్టుబడిన భారీ గంజాయి నిల్వలతో అసలు విషయం బట్టబయలైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం నల్లమల్ల అడవుల నుంచి గుట్టుగా గంజాయి నిల్వలను జిల్లాకు తరలించి ఇక్కడి నుంచే రైల్వేల ద్వారా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మరికొన్ని ఉత్తరాధి రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు నిందితులు ఒప్పుకోవడం ఈ అక్రమ దందాకు అద్దం పడుతుంది. గత కొన్నాళ్లుగా ఈ మార్గం గుండానే జిల్లా నుంచి విలువైన కలపను కూడా నాగపూర్, హైదరాబాద్ తదితర పట్టణాలకు తరలించుకు పోతున్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో ఉండే కోసాయి స్టేషన్ నుంచి ఈ అక్రమదందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా నుంచి చౌక బియ్యంతో పాటు పలు రకాల నిత్యావసర వస్తువులు మహారాష్ట్రకు తరలి పోతున్నాయి. అలాగే మహారాష్ట్రలో చౌక గా దొరికే దేశీదారు మద్యం నిత్యం ఏదో ఒక చోట జిల్లాలో పట్టు బడుతూనే ఉంది. గతంలో నకిలీ బం గారం ముఠాను కూడా రైల్వే స్టేషన్‌లోనే పట్టు కున్న సంఘటనలు కూ డా ఉన్నాయి. రైల్వే ప్రయా ణంపై సీరియస్‌గా దృష్టి పెడితే మరిన్ని అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉంది.



● ప్రయాణికుల ముసుగులో..

నిత్యం జిల్లాకు వచ్చి పోయే కృష్ణాఎక్స్‌ప్రెస్, పూర్ణ పాట్నా, ముంబాయి- నాండెడ్, కోలాపూర్-నాగపూర్ ప్యాసింజర్ రైళ్లలో స్మగ్లర్లు ప్రయాణికుల ముసుగులో యధేచ్ఛగా తమ దందాను సాగిస్తున్నారు. పోలీసులు గుర్తు పట్టలే నంతగా తగు జాగ్రత్తలు తీసుకుం టున్నారు. ప్రధానంగా రాత్రి వేళ్లలో జిల్లాకు చేరుకునే పాట్నా-పూర్ణ రైల్‌తో పాటు కోలాపూర్-నాగపూర్ రైళ్లలోనే ఎక్కువగా అక్రమ రవాణా సాగుతున్నట్లు తెలుస్తోంది. రవాణా చేసున్న సమయంలో నిషేదిత వస్తువులతో తమకు ఎలాంటీ సంబంధం లేనట్లుగా ఉంటూ స్టేషన్ల వద్ద రైలును నిలిపిన తర్వాత అక్రమంగా తరలిస్తున్న వస్తువులతో పరారవుతున్నారు. ఒక వేళ పోలీసులకు పట్టుబడిన తమకేమీ సంబంధం లేనట్లుగా అక్కడి నుంచి ప్రయాణికుల మాదిరిగా తప్పించుకుంటున్నారు. అలాగే రాత్రి వేళల్లో నాగపూర్ పట్టణ ప్రాంతం నుంచి పేద యువతులను జిల్లాకు తరలిస్తూ సెక్స్‌రాకెట్‌ను నడుపుతున్నట్లు వినికిడి. ఇలాంటి దందాలపై పోలీ సులు చూసి చూడనట్లు వ్యవహరించడంతోనే రోజు రోజుకూ అక్రమ దందా వ్యాపారం పెరిగి పోతునే ఉంది. నామ మాత్రంగా తనిఖీలు నిర్వహించడంతోనే స్మగ్లర్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందంటున్నారు. ఇకనైనా ప్రత్యేకంగా దృష్టి సారిస్తే అక్రమ దందాకు అడ్డుకట్ట పడనుంది.

శిశువు మృతిపై ముదిరిన వివాదాలు



వాదులాడుకుంటున్న ఇరు వర్గాలు

భైంసా: నిర్మల్ జిల్లా భైంసాలోని ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం చోటుచేసుకున్న శిశువు మృతి ఘటనపై వివాదాలు ముదిరాయి. వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే శిశువు మృతిచెందాడని ఆందోళనకు దిగడంతో మెడికల్ సూపరింటెండెంట్ డా.సురేష్ కుమార్ శనివారం జరిపిన పర్యటన రసాభాసాగ మారింది. శిశువు మృతి ఘటనపై ఆసుపత్రి వైద్య సిబ్బందితో డా.సురేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

● వైద్య సిబ్బందిపై పోలీసులకు ఫిర్యాదు

శిశువు మృతిపట్ల, వైద్య సిబ్బందిపై టౌన్ పోలీస్ స్టేషన్‌లో వైద్యాధికారి డా.సురేందర్‌పై కుటుంబీకులు, ప్రజాసంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ ఆసుపత్రి కాంట్రాక్టు, రెగ్యులర్ వైద్యులు సూపరింటెండెంట్ డా.యూ.కాశీనాథ్‌ను కలిసి తమ సాముహిక సెలవు పత్రాన్ని అందజేశారు. దాంతో శనివారం ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు ఎమర్జెన్సీ విభాగానికే పరిమి తమయ్యాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.యూ.కాశీనాథ్ ఒక్కరే విధులను నిర్వహించారు. ఔట్ పెషెంట్ విభాగంలో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీనిపై ప్రజా సంఘాలు ఆందోళన చేపట్టా యి. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న సమయంలో విధులకు సెలవులు పెట్టడం ఎంత వరకు సబబని ప్రశ్నిస్తూ మాల మహానాడు జిల్లా ప్రతినిధి భీంరావ్ డొంగ్రే, సీపీఎం ప్రతినిధి సుంకెట మహేష్‌బాబు, కాంగ్రెస్ ప్రతినిధి గోప సాయినాథ్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా ప్రతినిధి రాజు ఆందోళన చేపట్టారు. దీంతో టౌన్ ఎస్‌ఐ నజీర్ ఘటన స్థలికి చేరుకొని ఆందోళనను విరమింప చేశారు. అనంతరం ఆందోళనకారులు మెడికల్ సూపరింటెండెంట్ డా.సురేష్ కుమార్‌ను కలిసి వైద్యుల పనితీరుపై ఫిర్యాదు చేశారు.

● సమస్యలను ఏకరువు పెట్టిన వైద్య సిబ్బంది

వైద్యులు డా.సురేష్ కుమార్‌కు వైద్యాధికారుల బృందం సమస్యలను ఏకరువు పెట్టారు. గతంలో ఆసుపత్రిలో నెలకు 30 నుంచి 40 ప్రసవాలు జరిగేవనీ, ప్రస్తుతం నెల200కు పైగా ప్రసవాలు జరుగుతున్నాయని వివరించారు. స్త్రీ వైద్య నిపుణుల కొరత ఉందని, పని భారం పెరుగుతోందన్నారు. ఆపరేషన్ థియేటర్ నిర్వహణ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది పూర్తి స్థాయిలో లేకపోవడం సమస్యగా మారిందన్నారు. దీనికి స్పందించిన సూపరింటెండెంట్ సురేష్ కుమార్ ఉన్నతాధికారుల దృష్టికి సంబంధిత సమస్యలను తీసుక వెళతానని పేర్కొన్నారు.



వైద్య సిబ్బంది నిర్లక్ష్యమేదీ లేదు

● మెడికల్ సూపరింటెండెంట్ సురేష్

శిశువు మృతి పట్ల సిబ్బంది నిర్లక్ష్యమేదీ లేదు. నెలలు నిండకుండా శిశువు జన్మించడం మూలంగానే మృతి చెందాడు. నెలలు నిండకుండా శిశువు జన్మించడంతో గుండే సక్రమంగా పని చేయ కనే మృతిచిందాడు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతాం. శిశువు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్‌కు తరలించాం.

విద్యా ప్రమాణాలు పెరగాల్సిన అవసరం ఉంది

● విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర ప్రముఖ్ కుందూర్ విద్వాన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కుందూర్ విద్వాన్‌రెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైనప్పటికీ విద్యాపరంగా ఇంకా వెనుకబడి ఉన్నామని, ఇకనైనా విద్యా ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సేవా ప్రముఖ్ కుందూర్ విద్వాన్‌రెడ్డి అన్నారు. శనివారం వినాయక్‌చౌక్‌లోని శిశు మందిర్ పాఠశాలలో బాల సంస్కార కేంద్ర నిర్వహకుల వర్గ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన వక్తగా హాజరైన విధ్వాన్‌రెడ్డి మాట్లాడుతూ సామాజికంగా ఆదిలాబాద్ వెనుకబడిన ఉన్నా బాల బాలికలకు చక్కటి చదువు, సంస్కారం అందించాలన్నారు. అందుకు సరస్వతీ విద్యా పీఠం ఆధ్వర్యంలో బాల సంస్కార కేంద్ర నిర్వహకుల వర్గ నిర్వహిస్తామన్నారు. సరస్వతీ విద్యా పీఠం మారుమూల ప్రాంతాలలో సైతం బాల సంస్కార కేంద్రాలు ప్రారంభించి బాల బాలికలలో ప్రమాణాలు పెంచేందుకు విశేష కృషి చేస్తామన్నారు. వాటితో పాటు నైతిక విలువలు, జాతీయ భావాలు పెంచేందుకూ సరస్వతీ విద్యా పీఠం బాల సంస్కారాలు కృషి చేస్తుందని తెలిపారు. ప్రపంచంలో భారతదేశం జగద్గురుగా వెలసిల్లాలని, ఇది అందరి బాధ్యత అని దేశాభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యా పీఠం జిల్లా కార్యదర్శి ప్రముఖ న్యాయవాది నిమ్మలప్రతాప్‌రెడ్డి, విభాగ కార్యదర్శి హేమంత్‌రెడ్డి, జిల్లా సేవా ప్రముఖ్ సామరమేష్‌రెడ్డి, ఉన్నత పాఠశాల సేవ ప్రముఖ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బాసర ఆలయంలో కనిపించని నిఘా..!

- కీలక ప్రవేశాల్లో బిగించని కెమెరాలు
- వివాదాస్పద ఘటనల విచారణకు ఆటంకం
- భద్రత పేరిట యేటా రూ.5 లక్షలకు పైగా భక్షణ

బాసర: బాసర సరస్వతీ అమ్మ వారి ఆలయంలో ఇటీవల ఓ పండితుడు అమ్మ వారి విగ్రహాన్ని తీసుకువెళ్లి దేవరకొండలో పూజలు నిర్వహించిన ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆలయంలో ఇంటా భయట అనేక విభిన్న వాదనలు వెలువడ్డాయి. ఈ క్రమంలో అసలు ఏం జరిగింది అనే దానిపై అధికారులు గుడిలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్‌ని పరిశీలించారు. కానీ అవి సరిగా పని చేయక పోవడంతో ఆ రోజు దృశ్యాలు కనిపించలేదు. ఇలా బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో సీసీ కెమెరాలు నామ మాత్రంగా పని చేస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరలో నిఘా కరువైంది. ఉన్న కెమెరాలు సరిగ్గా పనిచేయక, కీలక ప్రదేశాల్లో సీసీ కెమెరాలు కనిపించడం లేదు. భద్రత, పరిపాలన సౌలభ్యం కోసం ఆలయంలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలు ఆలంకరణ ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. తమ అవినీతి, అక్రమాలు ఎక్కడ భయటపడతాయోనని కొంత మంది దేవస్థాన అధికార సిబ్బంది సీసీ కెమెరాల వ్యవస్థను పటిష్ట పరచడం లేదని విమర్శలు ఉన్నాయి.



వెయ్యి మంది సామర్థ్యం గల అక్షరశ్రీకార మండపంలో ఉన్న ఒకే ఒక్క సీసీ కెమెరా

పనిచేయని సీసీ కెమెరాలు..

దేవస్థానంలో 20 సీసీ కెమెరాలతో పని చేసే రెండు డిజిటల్ వీడియో రికార్డులున్నాయి. ఆలయంలో ఉన్న 20 కెమెరాలకు గాను సగం వరకు పని చేయడం లేదు. మిగతా కెమెరాలు కూడా స్పష్టమైన చిత్రాలను రికార్డ్ చేయడం లేదు. ఎప్పుడో మూడేళ్ళ కిందట ఏర్పాటు చేసిన ఇవి పని చేయని పరిస్థితులోకి చేరుకున్నాయి. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా పరికరాలన్ని నాసిరకమైన కంపెనీవిగా తెలుస్తుంది.



అక్షరశ్రీకార మండపంలో పని చేయని సీసీ కెమెరా

సీసీ కెమెరాలకు చిక్కకుండా అక్రమాలు..

దేవస్థానంలో పని చేసే కొందరు సీసీ కెమెరాలకు చిక్కకుండా ముందు జాగ్రత్తగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. భక్తులు నగదు చెల్లించే కౌంటర్లు, కానుకలు సమర్పించే ప్రదేశాలు, భక్తుల నుండి టికెట్లు స్వీకరించే ప్రవేశ ద్వారాల ద్వారా సీసీ కెమెరాల ఏర్పాటు చేయలేదు. తమ అక్రమాలు బయట ప డతాయేమోనని ముందు జాగ్రత్తగా కొంత మంది ఆలయ ఉద్యోగులు ఇలాంటి కీలక ప్రదేశాల్లో సీసీ కెమెరాలను బిగించడం లేదనే ఆరోపణలున్నాయి. ఇక మిగతా చోట్ల ప్రధాన ఆలయం, అక్షర శ్రీకార మండపాలు, భక్తులకు అద్దెకు ఇచ్చే కౌంటర్, అతిథి గృహాల వద్ద తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయలేదు. కొన్ని చోట్ల సీసీ కెమెరాలు అసలు పని చేయడం లేదు. దాదాపు వెయ్యి మంది భక్తులుండే రూ.100 అక్షర శ్రీకార మండపంలో ఒకే ఒకే ఒక సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. అదే విధంగా రూ. 1000 టికెట్ మండపం, భక్తుల టికెట్ స్వీకరించే ద్వారం వద్ద సీసీ కెమెరా పని చేయడం లేదు. భక్తుల టి కెట్లను రీ సైక్లింగ్ చేసేందుకే ఇక్కడ కెమెరా బిగించలేదనే పలు విమర్శలున్నాయి.

భద్రత పేరిట యేటా రూ. లక్షల ఖర్చు..

ఆలయంలో సీసీ కెమెరాల వ్యవస్థ ఇలా ఉంటే అధికారులు మాత్రం సీసీ కెమెరాలపై యేటా రూ. లక్షలు ఖర్చు చేస్తున్నారు. కొత్త కెమెరాల ఏర్పాటు, మరమ్మత్తుల పేరిట ప్రతి నెల రూ. వేల దొంగ బిల్లులు సృష్టిస్తూ జేబులు నింపుకుంటున్నారని, యేడాదికి రూ. 5 లక్షలకు పైనే ఖర్చు చూపిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇదిలా ఉండగా నాలుగు నెలల క్రితం సీసీ కెమెరాల వ్యవస్థను పూర్తిగా మార్చి వేయాల ని, ఇందుకు రూ.15 లక్షలు ఖర్చవుతుందని, వాటి ఏర్పాటు అనుమతి కోసం దేవాదాయ శాఖ కమీషనర్‌కు ఫైల్ పంపించారు. రూ.లక్షలు వ్యయంతో కొనుగోలు చేసిన వాకీటాకీలు, మెటల్ డిటెక్టర్‌లు కనిపించకుండా పో యాయి.

భద్రత పరంగా అన్ని లోపాలే..

నిత్యం వేలాది మంది భక్తులతో కిటకిటలాడే అమ్మ వారి ఆలయంలో భద్రత పరంగా అన్ని లోపాలే కనిపిస్తున్నాయి. గతంలో కేంద్రం నిఘా విభాగం అధికారులు ఇక్కడకు వచ్చి భద్రత కోసం చేపట్టాల్సిన చర్యల గురించి సూచించారు. ఆలయ అధికారులు మాత్రం ఇవేం పట్టించుకోవడం లేదు. ఆలయంలో 28మంది హోంగార్డులు పని చేస్తున్నారు. వారు భద్రత సేవలతో పాటు భక్తుల నియంత్రణ సేవలను నిర్వర్తిస్తున్నారు. అతి ముఖ్యమైన సీసీ కెమెరాల నిఘా లేక పోవడంతో పలు అపశృతులు చోటు చేసుకుంటున్నాయి. ఆరు నెలల కిందట స్థానికులు ఒకరు రాత్రి వేళలో ఆలయ గోపురం పై నుంచి ఆలయంలో చోరీ చేసేందుకు ప్రయత్నించగా గోపురం నుండి కింద పడ్డాడు. తాగిన మత్తులో ఉండటం, శరీరానికి గాయాలు అవడంతో ఉదయం వరకు ఆలయ ప్రాంగణంలోనే పడి ఉన్నాడు. అభిషేక పూజ సమయంలో స్వీపర్లు వచ్చి చూసే వరకు ఈ ఘటన వెలుగులోకి రాలేదు. ఇలా బాసర ఆలయంలో అడుగడుగునా భద్రత లోపాలు కనిపిస్తాయి. ఇక బాసర పుణ్యక్షేత్రంపై ఉగ్రవాదుల దృష్టి ఉన్నట్లు నిఘా వర్గాలు పలుమార్లు హెచ్చరించాయి. బాసరకు అతి సమీపంలో గల నిజామాబాద్, భైంసా, మహారాష్ట్రలోని ధర్మాబాద్, నాందేడ్ పట్టణాల్లో ఉగ్రవాదుల మూలాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. కొన్ని నెలల కిందట హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఉగ్రవాదులు బాసరకు దగ్గరలోని నాందేడ్ నుండి ఆయుధాలను తీసుకెళ్ళినట్లు పోలీసుల విచారణలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో బాసరలో భద్రత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఆలయ ఉన్నతాధికారులు స్పందించి ఆలయంలో భద్రత చర్యలు పటిష్ఠం చేయాలని భక్తులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

- ఆలయంలో వంశపారంపర్య విధానానికి చెల్లు

బాసర: బాసర సరస్వతీ ఆలయంలో అనాధికారికంగా కొనసాగుతున్న వంశపారంపర్య విధానానికి శనివారం ఆలయ అధికారులు స్వస్తి పలికారు. రద్దైన ఈ పద్ధతిలో ఆలయంలో కొంత మంది పండితులు విధులు నిర్వహిస్తూ కానుకలు, ఇతర వాటిని పక్కదారి పట్టించడంపై అనే శీర్షికతో ఆంధ్రజ్యోతి మెయిన్‌లో శనివారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి ఆ విధానాన్ని రద్దు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయంలో పని చేసే వైదిక సిబ్బంది అందరికి సమాన బాధ్యత నిర్వర్తించేలా ఆదేశాలిచ్చారు. దీని ప్రకారం నెలకు 15 రోజుల చొప్పున పండితులు అమ్మవారి ప్రధాన ఆలయంలో విధులు నిర్వర్తిస్తారు. ఒక్కో పండితుడు నెలలో రెండు రోజులు అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి నెల ఇలా రొటేషన్ పద్ధతిలో పండితులు పని చేయాల్సి ఉంటుంది. అనాధి కాలంగా అనాధికారికంగా కొనసాగుతున్న వంశపారంపర్య విధానం రద్దవడంతో ఆలయ వర్గాల్లో, ఇటు స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతుంది.

ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న రాష్ట్ర సర్కారు

- డీసీసీ అధ్యక్షుడు ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అనవసరమైన పథకాల అమలు కోసం నిధులు వెచ్చించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని డీసీసీ అధ్యక్షుడు ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల కోసం ప్రభుత్వం విచ్చల విడిగా నిధులను వెచ్చిస్తోందన్నారు. మిగులు బడ్జెట్‌తో సాధించుకున్న తెలంగాణను స్వార్థం కోసం కేసీఆర్ కుటుంబ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్మించిన సీఎం భవనాన్ని మార్చి కొత్త భవనాన్ని కోట్ల రూపాయలతో నిర్మించడం ఏ మేరకు సమంజసమన్నారు. ఆమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూతురు హైదరాబాద్‌కు వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర సర్కారు రూ. 1000 కోట్ల నిధులను ఖర్చు చేయడం ఎవడబ్బ సొమ్మని ఈ సందర్భంగా ఆయన ధ్వజమెత్తారు. ఇటీవల కేటీఆర్ సొంత నియోజకవర్గమైన సిరిసిల్ల జిల్లాలో జరిగిన నేరేళ్ల ఘటనలో కేవలం ఒక ఎస్‌ఐ బాధ్యున్ని చేయడం సమంజసం కాదన్నారు. పునరుజ్జీవ పథకం ప్రారంభించేందుకు నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో నిర్వహించిన సభకు జనాన్ని తరలించేందుకు టీఆర్ఎస్ నాయకులు ఒక్కో వ్యక్తికి రూ. 500ఖర్చు చేయడం సిగ్గు చేటన్నారు. డబ్బులు, ఇతర ప్రలోభాలు పెట్టి టీఆర్ఎస్ సభలకు జనాన్ని తరలించే పరిస్థితి ఏర్పడిందంటే కేసీఆర్ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో కనీసం 100 ఇండ్లు కూడా నిర్మాణానికి నోచుకోలేదన్నారు. ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాంను తెలంగాణ బిడ్డ అని.. బంగారు బిడ్డ అన్న సీఎం కేసీఆర్ ప్రస్తుతం ఆయనపై ధౌర్జన్యంగా దాడులు జరిపిస్తున్నారన్నారు. అదే రీతిలో ఉస్మానియా విద్యార్థులను కూడా తెలంగాణ ఉద్యమంలో వాడుకొని ఆ తరువాత వారిపై లాఠీ ఛార్జ్ చేయించడం జరిగిందన్నారు. పునరుజ్జీవ పథకం కేవలం కమీషన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ఆయన ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సిద్దముత్యం, అజహర్, హైదర్, అయ్యన్నగారి పోశెట్టి, బి. ముత్యంరెడ్డి, లింగారెడ్డి, బాపురెడ్డి, సాగర్, సంతోష్, నాందేడపు చిన్ను, సరికెల గంగన్న, జునైద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి

పాడి ద్వారా రైతుల అభివృద్ధికి కృషి

- రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ లోక భూమారెడ్డి

కడెం: పాడి పరిశ్రమల ద్వారా రైతులు మంచి లాభాలు పొందే అస్కారాముందని, రైతులను పాడి పరిశ్రమ వైపు ప్రొత్సహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ లోక భూమారెడ్డి అన్నారు. శనివారం కడెం హరిత రిసార్ట్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడి రైతుల అభ్యున్నతికి సర్కారు ప్రొత్సహకాలు అందజేస్తుట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సమైఖ్య రాష్ట్రంలో పాడి పరిశ్రమను పట్టించుకున్న నాయకులు లేరని, తాను గత ఏడాది పాడి పరిశ్రమాభివృద్ధి సహాకార సమాఖ్య చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం 2లక్షలుగా ఉన్న పాడి ఉత్పత్తిని 5 లక్షల వరకు పెంచినట్లు చెప్పారు. అలాగే సెప్టెంబర్ మాసం నుండి విజయ డైరీ వారి ఆధ్వర్యంలో మినరల్ వాటర్‌ను కూడా అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అయితే ఇప్పటికే పరిశ్రమలో పని చేస్తున్న 150 మందికి కారుణ్య నియమకాలు చేపట్టామని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించినట్లు దీని కోసం రూ. కోటి 50లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆదిలాబాద్ కేంద్రాల్లో పశువుల దూడల పెంపకం కోసం చర్యలు తీసుకుంటున్నామని, దీనికి సైతం రూ. కోటి 50 లక్షలు మంజూరయ్యాయని, సెప్టెంబర్ 16వ తేదీన మంత్రి జోగు రామన్న చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. అయితే రైతులను ప్రొత్సహించేందుకు 21మందితో సొసైటీలు తయారు చేసి, వారికి నాబార్డు ద్వారా రుణాలను మంజూరు చేస్తామన్నారు. ప్రతి రైతు ఇంటికి బర్రెలు, పశువులు అందించేందుకు ఎస్సీ, ఎస్టీలకు 33శాతం రాయితీలతో ప్రొత్సహిస్తునట్లు వెల్లడించారు. కావున రైతులు పాడి పరిశ్రమ ద్వారా లాభాలు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి మెలుగూరి రాజేశ్వర్‌గౌడ్, టీఆర్ఎస్ రైతు సంఘం అధ్యక్షుడు బి.గోవర్ధన్‌రెడ్డి, వాణిజ్యాసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల చంద్రశేఖర్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్ల జీవన్‌రెడ్డి, కోల గంగన్న, నాయకులు కానూరి సతీష్, చక్రపాణి, దొనకంటి స్వామి, తదితరులున్నారు.



మాట్లాడుతున్న లోక భూమా రెడ్డి

సింగరేణిలో

విత్తన బంతుల తయారీ కేంద్రం

- ఎత్తైన ప్రదేశాల్లో మొక్కల పెంపకానికి ప్రయోగం
- మందమర్రి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు

మందమర్రి: మందమర్రి ఏరియాలో అధికారులు మొక్కల పెంపకానికి సంబంధించి వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్ లో విత్తనాల బంతుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విత్తనాల బంతులను ఎత్తైన ప్రదేశంలో విసిరివేయడం ద్వారా అవి పగిలి మొక్కల పెరుగుదలకు దోహదపడతాయి. అంతేగాకుండా మనుషులు వెళ్లలేని ప్రదేశానికి ఈ బంతులను విసిరివేయడం ద్వారా అక్కడ కూడ మొక్కలు మొలిచే అవకాశం ఉంటుంది. ఈ సీడ్ బాల్స్‌ను అవసరం ఉన్న చోటకు సరఫరా చేస్తున్నారు. ప్రధానంగా ఓపెన్‌కాస్టుల్లో తీసినటువంటి ఓబీ మట్టి ఎత్తైన ప్రదేశాల్లో కూడా ఈ బంతులను విసిరివేసి అక్కడ మొక్కల పెంపకం చేపట్టే ప్రక్రియను ప్రారంభించారు. కాంట్రాక్టు కూలీలు ప్రతి రోజు ఈ బంతులను తయారు చేస్తున్నారు. ఇటీవలే కార్పొరేట్ స్థాయి ఉన్నతాధికారులు ఈ విత్తన బంతుల తయారీని పరిశీలించి జీఎం రాఘవులును అభినందించారు. మట్టి ముద్దలను తయారు చేసి అందులో విత్తనాలు పెట్టి వాటిని వేరే స్థలంలో భద్రపరుస్తున్నారు. మందమర్రి ఏరియాలో పది లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా కాగా 4లక్షలకు పైగా మొక్కలను నా టారు. మందమర్రిలో గ్రీన్‌పార్కుతో పాటు నర్సరీ కూడా ఉంది. దీనికి తోడు విత్తన బంతుల తయారీ కేంద్రం వల్ల భవిష్యత్‌లో మందమర్రి మొక్కల పెంపకంతో హరితశోభను అల్లుకోనుందని చెప్పవచ్చు.



విత్తనాల బంతులు తయారు చేస్తున్న మహిళలు



విత్తనాల బంతుల తయారీని పరిశీలిస్తున్న అధికారులు

వినాయక విగ్రహాలకు



'పన్ను'పోటు

- తయారీ ముడి సరుకులపై జీఎస్టీ భారం
- పెరిగిన విగ్రహాల ధరలు
- అమ్మకాలపై ప్రభావం

భైంసా: వినాయక విగ్రహాలకు పన్ను పోటు తప్పడం లేదు. జీఎస్టీ ప్రభావం ముడి సరుకు ధరలపై పడడంతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రాజస్థాన్ నుంచి నాలుగు సంవత్సరాల క్రితం నిర్మల్ జిల్లా భైంసాకు వలస వచ్చిన పలు కుటుంబాలు కేవలం విగ్రహాల తయారీపైనే జీవిస్తున్నాయి. ఆకర్షణీయమైన రంగులతో వివిధ రూపాల్లో గణపతి దేవతామూర్తుల విగ్రహాలకు వీళ్లు ప్రాణం పోస్తారు. ఏళ్ల తరబడి దేవతామూర్తుల కళారూపాలను ఆవిష్కరిస్తున్న వీరి జీవితాలు మాత్రం రోజురోజుకూ రంగులు మారుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు అతితక్కువ ధరకే లభిస్తుండటంతో వీరి జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

● విగ్రహాల తయారీతోనే జీవనం

దేవుడి విగ్రహాల తయారీపైనే ఆధారపడి చాలా కుటుంబాలు జీవిస్తున్నాయి. రాజస్థాన్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన కుటుంబాలు వినాయక చవితి, దేవీ నవరాత్రులకు విగ్రహాలు తయారు చేస్తుంటాయి. భైంసాలో వీరు తయారు చేస్తున్న విగ్రహాలను పరిసర ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి సైతం కమిటీల నిర్వాహకులు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. జిల్లాలో సుమారు 20 కుటుంబాలు ఇలా రాజస్థాన్ నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. అయితే ఎలాంటి సంక్షేమ పథకాలు వీరి దరికి చేరడం లేదు.


● ముడి సరుకులపై జీఎస్టీ

సాధారణంగా కళాకారులు వినాయక విగ్రహాలను జనవరి నుంచి వినాయక చవితి పండగ వచ్చే వరకు తయారు చేస్తుంటారు. భారీ విగ్రహాల నుంచి చిన్న విగ్రహాల వరకు తయారు చేస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ ప్రభావం వీరి జీవితాలపై పడింది. గతంతో పీవోపీ బస్తా ధర రూ.200 ఉంటే ఈ ఏడాది రూ. 250 వరకు చేరింది. గతంలో రెండు లారీ లోడ్లు దిగుమతి చేసుకుంటే ప్రస్తుతం పెరుగుతున్న ధర కారణంగా ఒక్క లోడుతో మాత్రమే సరిపెడుతున్నారు. గతేడాది కంటే పాతిక శాతానికి పైగానే విగ్రహాల తయారీ తగ్గించామని వారు చెబుతున్నారు. గతేడాది పెద్ద విగ్రహాలు రూ.15 వేలకు విక్రయిస్తే ఈ ఏడాది అదే విగ్రహం రూ.20 వేలకు విక్రయించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.




జీఎస్టీతో ధరలు పెరిగాయి

-గోపాల్, రాజస్థానీ, విగ్రహాల తయారీదారుడు



రెండు దశాబ్దాలుగా విగ్రహాల తయారీతోనే జీవనాన్ని కొసాగిస్తున్నాం. అయితే గతంతో పోల్చితే విగ్రహాల తయారీ గిట్టుబాటు కావడంలేదు. వినాయక చవితికి మాత్రమే అమ్మకాలు ఉంటున్నాయి. ఈ ఏడాది జీఎస్టీ ప్రభావంతో ముడిసరుకుల ధరలు పెరిగాయి.



వినాయక విగ్రహాలకు రంగులు అద్దుతున్న రాజస్థానీయులు



గుడ్డు.. వెరీ 'గుడ్డు'..



● ప్రతి రోజు తింటే గుండె జబ్బులు దూరం


రెబ్బెన: గుడ్డు తినడం వల్ల ఆరోగ్యాన్ని ఎంతో మెరుగుపర్చుకోవచ్చు. ప్రతి రోజు ఒక గుడ్డు చొప్పున తీసుకున్నట్లయితే ఎన్నో వ్యాధులను దరిదాపులకు రానివ్వకుండా ఆరోగ్యకరంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా గుడ్డులో మనిషికి అత్యవసరమైన 9 ప్రొటీన్లు ఉన్నాయి. అందుకే గుడ్డును సంపూర్ణ ఆహారం అంటారు. గుడ్డు పోషకాల గని. శరీరానికి ఉపయోగపడే ధాతువులు 45 అయితే 44 ధాతువులు (ప్రోటీన్స్) గుడ్డులోనే ఉన్నాయి. గుడ్డులో మరీ ముఖ్యంగా పచ్చసొనలో 12 ఖనిజాలు, 8 లవణాలు ఉంటాయి. పచ్చి గుడ్డులో 51 శాతం ప్రోటీన్లు, ఉడికించిన గుడ్డులో 91 శాతం ప్రోటీన్లు ఉంటాయి. ఒక గ్రుడ్డులో 7 గ్రాముల ప్రోటీన్లు, 6.5 గ్రాముల కొవ్వులు , 1 మిల్లీ గ్రాము ఇనుము, 35గ్రాముల ఫోలిక్‌యాసిడ్ ఉంటుంది.

● ఉపయోగాలు

- ప్రతి రోజు గుడ్డును తీసుకుంటే గుండెకు సంబంధించిన వ్యాధులు దరిచేరవు.
- స్త్రీలలో రొమ్ముక్యాన్సర్ రాకుండా గుడ్డులోని తెల్లసొన ఎంతగానో తోడ్పడుతుంది.
- ఉడికించిన గుడ్డును ఉదయం అల్పాహారంగా తీసుకోవడం వల్ల ఊబకాయం నుంచి దూరంగా ఉండవచ్చునని పలు పరిశోధనల్లో తేలింది.
- గుడ్డును తీసుకోవడం ద్వారా 65శాతం బరువును తగ్గిస్తుంది. 10శాతం శరీర కొవ్వును తగ్గిస్తుంది.
- గుడ్డులో ఉన్న రైబోఫ్లోవిన్ చర్మం ఆరోగ్యానికి, సరిగా జీర్ణం కావడానికి దోహదపడుతుంది.
- దీనిలో బీ12 అనే విటమిన్ ఉంటుంది. ఇది ఎర్ర రక్తకణాలు వృద్ధి చెందడానికి సహాయపడుతుంది.
- నాడీవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది.
- గర్భిణులకు గుడ్డులో ఉండే ఫోలిక్ యాసిడ్, ఇనుము పుట్టబోయే బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతుంది.
- గుడ్డు రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధీకరిస్తుంది.
- ప్రతి రోజు గుడ్డు తింటే ఒత్తిడిని తగ్గించుకోవడమే గాక జ్ఞాపకశక్తిని, వ్యాధినిరోధకశక్తిని పెంపొందించుకోవచ్చు.

● గుర్తుంచుకోవలసినవి..

- చక్కెర వ్యాధి ఉన్నవారు పూర్తిగా గుడ్డు తినడం కంటే తెల్లసొన తినడం మంచిది.
- రక్తంలో అధిక కొలెస్ట్రాల్ గాని, ట్రెగ్గిజరైడ్స్ గాని వున్నవారు గుడ్డులోని పచ్చసొన తినకూడదు.
- టైపు-2 చక్కెర వ్యాధి ఉన్నవారు గుడ్డును తీసుకోకూడదు. ఒక వేళ తీసుకుంటే వారికి ఎలర్జీ వచ్చే అవకాశం ఉంది.



'అల్‌బుకారా'తో ఆరోగ్యం మెండు

కాగజ్‌నగర్ టౌన్ : వర్షాకాలంలో లభించే అల్‌బుకారా పండ్లతో వివిధ ఆరోగ్య సమస్యలను నయం చేయవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు దరి చేరకుండా ఈ అల్‌బుకారా ఫలాలు నియంత్రిస్తాయని ప్రతీతి. ప్రస్తుతం ఈ పండ్లు కాగజ్‌నగర్ మార్కెట్లో కిలో రూ.200 అమ్ముడవుతున్నాయి. ఎన్నో ఔషధ గుణాలుండే ఈ ఫలం అచ్చు ఆపిల్‌ను పోలి ఉండి సైజులో చిన్నదిగా ఉంటుంది. తీపి, పులుపు, వగరుల సమ్మేళనంతో అధిక పోషకాలను అందిస్తుంది.

● అల్‌బుకారాలో అధిక పోషకాలు...

- అధిక పోషకాలు ఈ ఫలం సొంతం

ఈ పండ్లలో ఎక్కువగా పోటాషియం, సోడియం ఖనిజాలు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, భాస్వరం, జింక్, రాగి, సెలెనీయం ఫ్లోరైడ్ , బీటా కెరోటిన్ తదితరాలతో పాటు విటమిన్లు ఏ, సీ, ఈ, కే అలాగే పిండి పదార్థాలు, మాంసకృత్తులు అధికంగా ఉంటాయి. అల్‌బుకరాను పరిగడుపున తింటే విరేచనాలు సాఫీగా ఉంటాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఆకలి పెరిగి, జీర్ణక్రియ సక్రమంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. అలసట, నిద్రలేమి, బలహీనత, ముక్కు నుంచి నీరు కారే ఇబ్బంది నుండి ఉపశమనం లభిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. విటమిన్ ఈ యూవీ కిరణాల వలన కలిగే హానిని నిరోధిస్తుందని, బీటా కెరోటిన్ ఊపిరితిత్తులు , నోటి క్యాన్సర్ కణాలపై ప్రభావ చూపుతుందని, అలాగే విటమిన్ కే రక్తాన్ని గడ్డకట్టనివ్వకుండా గుండె పనితీరును మెరుగు పరుస్తుందని పేర్కొంటున్నారు. విటమిన్ సీ చుండ్రును పోగొట్టి, జుట్టు ఒత్తుగా పెరిగేలా సహాయపడుతుంది. అలాగే మతి మరుపును కూడా పోగొట్టి మెదుడుకు చురుకుదనాన్నిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించడమే కాకుండా అరికాళ్ల మంట, నొప్పులను నివారిస్తుంది. ఎండిన పండ్లలోనూ కూడా పలు వ్యాధులను నయం చేసే పోషకాలుండడం వలన మార్కెట్‌లోని పలు షాపుల్లో అల్‌బుకారా ఎండిన పండ్ల విక్రయాలు కూడా అధికంగానే కొనసాగుతుంటాయి.



అల్‌బుకారాతో అధిక లాభాలు..

- డాక్టర్ శివదర్శనం, కాగజ్‌నగర్



అల్‌బుకారా పండులోనూ చాలా ప్రత్యేక గుణాలున్నాయి. ప్రతి ఒక్కరూ ఈ పండ్లు తినడం వల్ల లాభాలు అధికంగానే ఉంటాయి. ఈ అల్‌బుకారా ఫలాలు చాలా అరుదుగా లభిస్తాయి. ఎన్నో పోషకాలున్నా వీటి గురించి చాలా మందికి తెలియదు. ఆకలి, జీర్ణక్రియ, నిద్రలేమి, జలుబు, ఊపిరి తిత్తులు, నోటి క్యాన్సర్, గుండె పనితీరుతో పాటు షుగర్, మెదడు పనితీరును మెరుగు పరచడంలో ఈ ఫలం కీలకంగా వ్యవహరిస్తుంది. సీజన్‌లో లభించే ప్రతీ పండును తినడం అలవాటు చేసుకోవాలి. మంచి పండ్లు తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. అలాగే వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంది.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.


జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................


జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................


పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం **జంతర్‌మంతర్ :** 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. WOOL 2. YAER 3. CUTE

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహార్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

